




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక








సంపుటి: 4 సంచిక: 34, పేజీలు - 08

శనివారం, జూన్ 1, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# నేను చనిపోతే కన్నీళ్లు కార్చొద్దు

## - అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగం

- శనివారంతో ముగియనున్న అరవింద్ కేజ్రీవాల్ బెయిల్
- పొడిగింపునకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం
- జూన్ 2 ఈడీ ముందు లొంగిపోతానని ఢిల్లీ సీఎం ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మద్యం పాలసీలో మనీల్యాండరింగ్ ఆరోపణలతో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు వారాల మధ్యంతర బెయిల్ నేటితో ముగియనుంది. బెయిల్‌ను మరో వారం రోజుల పాటు పొడిగించాలన్న కేజ్రీవాల్ విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీంతో రేపు ఆదివారం (జూన్ 2న) ఢిల్లీ సీఎం తిరిగి జైలు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత భావోద్వేగమైన వీడియోను పోస్ట్ చేశారు.ఒకవేళ తాను దేశం

6లో ▶

# రేవంత్ రెడ్డికి దారేది.?

## - కేసీఆర్ ముద్ర చెరిపేయాలా.? తనదైన ముద్ర వేయాలా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఇప్పుడు గేయం, చిహ్నం, విగ్రహం రాజకీయాలు నడుస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించి తెలంగాణ తెచ్చిన, ఇచ్చిన క్రెడిట్ తమ పార్టీకే ఇచ్చుకునేందుకు రెడీ అయ్యారు. ఈ క్రమంలో ఆయన తెలంగాణ చిహ్నం, గీతం, విగ్రహాలను మార్చేస్తున్నారు. ఇలా మారుస్తామని ఆయన ఇప్పుడే కాదు మొదటి నుంచి చెబుతున్నారు. ఇప్పుడు చేస్తున్నారు. కానీ ఇది సరైన సమయమేనా అన్న దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఏపీలో జగన్ చేసినట్లే చేస్తున్నారని విమర్శలు

ఏపీలో జగన్ ఏం చేశారో తెలంగాణలో రేవంత్ రెడ్డి అదే చేస్తున్నారని కొద్ది రోజులుగా ఎక్కువగా వినిపిస్తున్న అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టగానే జగన్మోహన్ రెడ్డి రివర్స్ నిర్ణయాలు తీసుకున్నారు. ఐదేళ్లలో చంద్రబాబు చేపట్టిన ఏ ఒక్క పని పూర్తి కాకుండా ఎక్కడిక్కకడ నిలిపివేసేలా ఆదేశాలిచ్చారు. ఆ ఫలితంగా అమరావతి, పోలవరం మూలనపడ్డాయి. అనేక ప్రాజెక్టులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి. ఇప్పుడు ఏపీ ఏ పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు. దీనికి కారణం చంద్రబాబు ముద్ర కనిపించకూడదని జగన్మోహన్ రెడ్డి అనుకోవడమే. ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటయిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దాదాపుగా అదే చేస్తోంది. రేవంత్ అధికారం చేపట్టినప్పటి నుండి కేసీఆర్ ముద్రల్ని చెరిపేసేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మొదట కేసీఆర్ శంకుస్థాపన చేసిన ఎయిర్ పోర్టు మెట్రోను క్యాన్సిల్ చేశారు. తర్వాత రీజనల్ రింగ్ రోడ్ విషయంలోనూ మార్పులు చేశారు. ఫార్మాసిటీ సహా అనేక అంశాలపై కేసీఆర్ నిర్ణయాలను తిరగదోడారు. చివరికి ఎక్కువ అంతస్తులను నిర్మించడం కూడా తప్పేనన్నట్లుగా వ్యాఖ్యలు చేశారు. ఎల్బీనగర్ లో నిర్మిస్తున్న ఆస్పత్రి అంతస్తుల్ని తగ్గించాలన్నారు. హైరైజ్ అపార్టుమెంట్ల విషయంలోనూ ఆయన వ్యతిరేక భావనతో ఉన్నారు. దీనంతటికి కారణం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను రివర్స్ చేయడమేనని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

### కేసీఆర్ ముద్రను చెరిపేయాలనే పట్టుదలేనా.?

కేసీఆర్ ముద్ర లేకుండా చేయడానికి రేవంత్ రెడ్డి

6లో ▶

# కీలక నేతలకు జగన్ పిలుపు

## - ఈ మీట్ గేమ్ చేంజర్ అవనుందా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి జగన్ మరోసారి అధికారం చేపడతారా. జగన్ చెబుతున్నట్లుగా 2019 కంటే ఎక్కువ సీట్లు దక్కుతాయా. ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న వేళ రాజకీయంగా ఈ ఉత్కంఠ పెరుగుతోంది. విదేశీ పర్యటన ముగించుకొని జగన్ తాడేపల్లికి రిటర్న్ అయ్యారు. పార్టీ ముఖ్యనేతలకు జగన్ నుంచి పిలుపు వచ్చింది. ఓటింగ్ సరళి పరిశీలించిన తరవాత పార్టీ సాధించే సీట్ల పైన ఒక స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే అంశం పై జగన్ మరోసారి క్లారిటీ ఇవ్వనున్నారు.

### జగన్ ధీమా

ముఖ్యమంత్రి జగన్ గెలుపు పైన ధీమాగా ఉన్నారు. 15రోజుల విదేశీ పర్యటన ముగించుకుని నేడు ఏపీకి రాబోతున్నారు సీఎం జగన్. జగన్ పునరాగమనంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. మళ్లీ మనమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామంటూ జగన్ వేసిన తాజా ట్వీట్ వైరల్ అవుతోంది. జూన్-9న విశాఖలో జగన్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు పార్టీ సీనియర్ నేతలు ఇదివరకే ప్రకటించారు. వచ్చీరాగానే మీటింగ్ నేడు ఉదయం 5 గంటలకు సీఎం జగన్ ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్ పోర్ట్ కి చేరుకుంటారు. అక్కడినుంచి రోడ్డు మార్గాన తాడేపల్లిలోని క్యాంప్ ఆఫీస్ కి రానున్నారు.

### పార్టీ నేతలకు పిలుపు

పార్టీ కీలక నేతలతో జగన్ వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. నేడు ఉదయం 11 గంటలకు కౌటింగ్ పై పార్టీ నేతలతో ఆయన భేటీ అవుతారు. ఫలితాలకు మూడు రోజుల ముందు జరిగే ఈ సమావేశం ఆసక్తికరంగా మారింది. జగన్ విదేశాల్లో ఉండగా ఏపీలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పిన్నెల్లి వీడియో

6లో ▶

# కౌంటింగ్‌కు ముందే అభ్యర్థులు తమ నియోజకవర్గాలకు చేరుకోవాలి

## - టీడీపీ అభ్యర్థులకు చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ టీడీపీ నేతలు శుక్రవారం హైదరాబాదులో తమ పార్టీ అధినేత చంద్రబాబును కలిశారు. నిమ్మకాయల చినరాజప్ప, భూమా అఖిలప్రియ, ప్రభాకర్ చౌదరి, నాగుల్ మీరా, రామాంజనేయులు తదితరులు చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో పలు అంశాలపై చర్చించారు. పోలింగ్ ట్రెండ్, జూన్ 4న కౌంటింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఫలితాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని, కౌంటింగ్ కు ముందే టీడీపీ అభ్యర్థులందరూ తమ నియోజకవర్గాలకు చేరుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సమస్యాత్మక నియోజకవర్గాల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని

6లో ▶

# ఒకే వేదికపై సోనియా గాంధీ.. కేసీఆర్.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూన్ 2వ తేదీన దశాబ్ది ఆవిర్భావ దినోత్సవాల కోసం తెలంగాణ సర్వసన్నద్ధమౌతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగే తొలి వేడుకలు కావడం వల్ల దీన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైభవంగా వ్యవస్థాపక దినోత్సవాలను జరుపుకోవడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ వేడుకలకు చీఫ్ గెస్ట్‌గా కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ హాజరు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు దేశ రాజధానిలో ఆమెతో భేటీ అయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలకు హాజరు కావాలంటూ ఆహ్వానించారు. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ క్రమంలో సోనియా గాంధీ ఈ దశాబ్ది ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరవుతారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు చెబుతున్నారు. అదే సమయంలో- భారత్ రాష్ట్ర సమితి అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌కూ ఆహ్వానం అందింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు ఈ సాయంత్రం కేసీఆర్‌ను కలుసుకున్నారు. ఆవిర్భావ దినోత్సవాలకు హాజరు కావాలంటూ ప్రభుత్వం తరఫున ఆహ్వానించారు. కేసీఆర్‌ను కలిసిన అనంతరం వేణుగోపాల్ రావు విలేకరులతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కేసీఆర్‌ను కలిశామని, ఆవిర్భావ దినోత్సవాలకు హాజరు కావాలంటూ ఆహ్వాన పత్రాన్ని అందించామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా

6లో ▶

## పదవులకు రవీందర్ రావు, మహేందర్ రెడ్డి రాజీనామా

2లో ▶

## మా భూములపై జవహర్ రెడ్డి కన్ను

2లో ▶

## ఏసీబీ వలలో అవి'నీటి' అధికారులు

3లో ▶

# దేశంలో నేడే చివరి దశ పోలింగ్

## - అన్ని ఏర్పాట్లు పూర్తి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో నేడు చివరిదైన ఏడో దశ పోలింగ్ జరగనుంది. ఈ చివరి దశలో 7 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని 57 లోక్ సభ స్థానాలతో పాటు, ఒడిశా అసెంబ్లీలోని 42 స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్ లో 13, పంజాబ్ లో 13, పశ్చిమ బెంగాల్ లో 9, బీహార్ లో 8, ఒడిశాలో 6, హిమాచల్ ప్రదేశ్ లో 4,

6లో ▶

# ఉదయం బాధ్యతలు.. సాయంత్రం పదవి విరమణ

- శుక్రవారం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏబీవీ
- సాయంత్రానికి రిటైర్మెంట్
- శుభాకాంక్షలు తెలిపిన ద్వారకా తిరుమలరావు, పట్టాభి

6లో ▶



# వేలాది బిడ్డల్ని చంపిన బలిదేవత ఎవరు.?

## -'ఎక్స్' వేదికగా కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ ఎవరు ఇవ్వలేదని.. పోరాటం చేసి సాధించుకున్నామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీపై విమర్శలు గుప్పించారు. తెలంగాణాలో వేలాది మంది అమరులు అయ్యింది, అమరవీరుల స్థూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరి వల్ల? అని నిలదీశారు కేటీఆర్. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లేనని వ్యాఖ్యానించారు. 1952లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి 6 మందిని బలిగొన్నది, 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది ఎవరని కేటీఆర్ నిలదీశారు. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లలో 11 స్థానాల్లో తెలంగాణ ప్రజా సమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది ఎవరరని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది ఎవరి వల్లని కేటీఆర్ నిలదీశారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణం ఎవరు? అని అన్నారు. వీటన్నింటికీ కాంగ్రెస్

6లో ▶

# సెక్స్ స్కాండల్ కేసులో ఎంపీకి నో బెయిల్

## - సిట్ కస్టడీకి ప్రజ్వల్

- 14 రోజుల కస్టడీని కోరిన న్యాయస్థానం
- నేటి నుంచి ఆరు రోజుల పాటు విచారించనున్న పోలీసులు
- రేవణ్ణ ఫోన్, డేటా రికవరీ చేయనున్న పోలీసులు

6లో ▶



# నేటి నుండే ట్యాంక్ బండ్‌పై స్టాల్స్

## - సీఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా వేడుకలు జరిపిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ప్రభుత్వ ప్రధాన

6లో ▶

# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం













**అమీర్ పేట్ (ప్రశ్నాన్యూస్)** రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో జరిగిన శాంత్ కుమార్ ల్యాబ్ టెక్నిషియన్ పదవి విరమణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం డైరెక్టర్, రాష్ట్ర క్షయ నియంత్రణధికారి డాక్టర్ రాజేశం ఆద్వర్యంలో నిర్వహిచిన కార్యక్రమంలో పాల్గోన్న డాక్టర్ సాయిబాబు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్ రావ్, డాక్టర్ దేవరాజ్, డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతు క్షయ నియంత్రణ కార్యక్రమంలో శాంత్ కుమార్ చేసిన చేసిన సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గోన్న తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ర అద్యక్షులు సత్యనారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ వేణుకుమార్, ప్రధాన కార్యదర్శి ఇందిరాశ్రీలక్ష్మి హైదరాబాద్ అద్యక్ష కార్యదర్శులు వీరేశ్ బాబు, జగన్మోహన్ రావ్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ లు యూనియన్ కార్యకలాపాల పట్ల శాంత్ కుమార్ చూపిన శ్రద్ధను, పనితీరును కొనియాడారు. ఇక ఈ కార్యక్రమంలో నేషనల్ టీబీ ఇన్సిట్యూట్ డైరెక్టర్ పీఏ ఆర్. రవి పాల్గోని శాంత కుమార్ ను ఘనంగా సత్కరించారు. బెంగుళూరు. ఇక ఈ కార్యక్రమంలో పాల్గోన్న యన్.టీ.ఈ.పీ. సిబ్బంది సీనియర్ ఎస్ టీ ఎల్ ఎస్ లు మల్లయ్య,శ్రావన్, సతీశ్, రహీం, శేఖర్, తదితరులు మాట్లాడుతు శాంత్ కుమార్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఇక ఈ కార్యక్రమంలో పాల్గోన్న రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం సిబ్బంది రవికుమార్, సంతోజు, సునీల్ రాజ్. ప్రవీన్, రమేష్, లతీప్, సుగుణాకర్, నవనీత్, ప్రకాష్ రెడ్డి, శకీల్, ఫారుక్, లక్ష్మినారాయణ, మజీద్ మహబుబ్ నసీర్, ఖాదర్,యసీన్ ఆజం, నాగేష్,శ్రావన్, గంగాదర్, బారతమ్మ, విజయలక్ష్మి, జ్ఞానేశ్వరి తదితరులు శాంత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాంత్ కుమార్ మిత్రులు పి నర్సింహరెడ్డి, శశికాంత్, బద్రి, అభయ్, రవి,తదితరులు పాల్గోని శాంత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.

# ఫోన్ ట్యాపింగ్‌ను పక్కదారి పట్టించే కుట్ర

### - కెసిఆర్‌ను రక్షించడమే బిజెపి లక్ష్యం
### - బిజెపి ఇందిరాపార్క్ ధర్నాపై మండిపడ్డ జీవన్ రెడ్డి

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ అంశంపై జరుగుతన్న దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు బీజేపీ యత్నిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతోందన్నారు. కెసిఆర్‌ను రక్షించడమే బిజెపి లక్ష్యంగా ఉందని శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో అన్నారు.

బిజెపి ఇందిరాపార్క్ ధర్నాపై మండిపడ్డ జీవన్ రెడ్డిఈ కేసులో విచారణ జరుగుతన్న క్రమంలో కావాలనే బిజెపి ధర్నాకు దిగిందని కాంగ్రెస్ నేత కౌంటర్ ఇచ్చారు. కేసు విచారణను పక్కదారి పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రాకుండా ఉన్నంత వరకు బీజేపీ ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీరియస్‌గా దృష్టి సారించిందని తెలిపారు. ఇన్వెస్టిగేషన్ ఇంకా కొనసాగుతోందని, మరిన్ని కీలక విషయాలు త్వరలో వెలుగులోకి వస్తాయని చెబుతున్నట్లు జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందన్న జీవన్ రెడ్డి.. అందుకు ప్రతిఫలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి కేసీఆర్‌ను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందుకే ఈ అంశంపై నిరసనలు చేపట్టారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో రాష్ట్ర పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే రాధాకిషన్ రావు స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారన్నారు.

# జూనియర్ కాలేజీలకు ముగిసిన సెలవులు

### నేటినుంచి ఇంటర్ తరగుతలు పునఃప్రారంభం

**హైదరాబాద్ :** వేసవి సెలవులు ముగియడంతో జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 31తో సెలవులు ముగియనున్నాయి.

దీంతో శనివారం నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 1గా నిర్ణయించారు. దసరా సెలవులు అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఉంటాయి. ఆసరా అనంతరం అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. హాప్ ఇయర్ పరీక్షలు: నవంబర్ 18 నుంచి 23 వరకు జరుగుతాయి. సంక్రాంతి సెలవులు జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు ఇస్తారు. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 17 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రీ ఫైనల్ పరీక్షలు వచ్చే జనవరి 20 నుంచి 25 వరకు కొనసాగుతాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి మొదటి వారంలో, థియరీ పరీక్షలు మార్చి మొదటి వారంలో ప్రారంభం అవుతాయి. 2024-25 విద్యా సంవత్సరానికి చివరి పని దినం మార్చి 29గా నిర్ణయించారు. వేసవి సెలవులు మార్చి 30 నుంచి జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే చివరి వారంలో ఉంటాయి.

# మా భూములపై జవహర్ రెడ్డి కన్ను

### - విశాఖలో అసైన్డ్ ల్యాండ్స్ రైతుల ఆరోపణలు




**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే ఎస్ జవహర్ రెడ్డి, ఆయన కుమారుడు మే 20 వ తేదీన తాము సాగుచేసుకొంటున్న భూముల్లోకి వచ్చి పరిశీలించిన తరువాత ఆయన బ్రోకర్ త్రిలోక్ రౌడీలతో వచ్చి భూముల స్వాదీనానికి రెవిన్యూ అధికారుల సహకారంతో ప్రయత్నం చేశారుని భీమిలి మండలం అన్నవరం,తూడెం గ్రామల రైతులు,సాగుదారులు ఆరోపించారు. శుక్రవారం విశాఖలో జనసేన నేత పీతల మూర్తి యాదవ్ తో కలసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న వారు తమకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ఆయన బ్రోకర్ త్రిలోక్, జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున లనుంచి రక్షణ కల్పించాలని కోరారు. హైకోర్టులో స్టేటస్కో వున్న కేసులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ జవహర్ రెడ్డి వత్తిడి కారణంగా, కలెక్టర్ మల్లిఖార్జున సిఫార్సులతో అక్రమంగా తమ సాగు భూములను స్వాధీనం చేసుకొనేందుకు త్రిలోక్ కొందరు రౌడీలు, క్రింది స్ధాయి అధికారులతో ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 30 వ తేదీ గురువారం స్థానిక రెవిన్యూ అధికారులు, పోలీసుల సాయంతో తమ భూములను ఆక్రమించి ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నించగా తాము తీవ్రంగా ప్రతిఘటించామని చెబుతూ ఆ వీడియోలను ప్రదర్శించారు. తమ ప్రాణాలు పోయినా దశబ్ధాలుగా తమ సాగులో వున్న భూములను వదిలేది లేదని స్పష్టం చేశారు. తాము జీడి , మామిడి,సరుగుడు,కొబ్బరి సాగు చేస్తున్న భూములు ఈ ప్రాంతంలో సంబంధమే లేని ప్రధుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఆయన బినామీలకు ఎలా దఖలు పడతాయని ప్రశ్నించారు. చుట్టు పక్కల పలు గ్రామాల్లో త్రిలోక్ రౌడీలతో అమాయక రైతులు భూములను ఈ విధంగానే స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు.

### - సీఎస్ జవహర్ రెడ్డి, కలెక్టర్ మల్లిఖార్జున లను సస్పెండ్ చేయాలని రైతుల డిమాండ్

నిరుపేదలైన దళిత, బీసీ ల చేతుల్లో వున్న అసైన్డ్ భూములకు కస్టోడియన్ గా వ్యవహరించాల్సిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, వారికి రక్షణ కల్పించాల్సిన కలెక్టర్ మల్లిఖార్జున భక్షకులుగా మారి భూముల కబ్జా చేయడం దారుణమని మూర్తి యాదవ్ ధ్వజమెత్తారు. అసైన్డ్ భూములను కాపాడాల్సిన కీలకమైన పదువుల్లో ఉన్న ఐ ఏ ఎస్ లు ఇలా దారుణానికి ఓడిగట్టడం దేశచరిత్రలోనే మొదటిసారి అని , వెంటనే వీరిద్దరినీ సర్వీసు నుంచి తొలగించాలని డిమాండు చేశారు.ఎన్నికల సంఘం యాక్టివ్ గా ఉన్న సమయంలోనే జవహర్ రెడ్డి, మల్లిఖార్జునలు బరితెగించి ఇన్ని అక్రమాలు చేస్తున్నారంటే అంతకముందు ఇంకెన్ని చేశారో అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. వీరిని సర్వీసు నుంచి తొలగించి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

### - త్రిలోక్ ను అరెస్టు చేయాలన్న బాధితులు

వందలాది మంది దళితులను బెదిరించి అంబేద్కర్ రాజ్యాంగ స్పూర్తితో వారికిచ్చిన అసైన్డ్ భూములను కొట్టేసిని జవహర్ రెడ్డి తరపు బ్రోకర్ త్రిలోక్ ను వెంటనే అరెస్టు చేయాలని రైతులు తరపున మూర్తి యాదవ్ డిమాండు చేశారు. జవహర్ రెడ్డికి బందువైన పోలీసు ఉన్నతాధికారి నాగిరెడ్డి పేరు చెప్పి త్రిలోక్ క్రిందిస్థాయి పోలీసు అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. తాను చెప్పినట్లు చేయకపోతే బదిలీలుచేయిస్తానని, సస్పెండ్ అయిపోతారని త్రిలోక్ ఎస్ ఐ, సీ ఐ లనే బెదిరిస్తున్నారంటే అమాయక దళితులతో ఇంకెలా వ్యవహరిస్తున్నారో అర్ధం చేసుకోవచ్చని అన్నారు. భూ కబ్జాకేసులు, బెదిరింపుల కేసుల్లో త్రిలోక్ ను అరెస్టు చేయాలని కోరారు.

### - 700 ఎకరాలే అనడానకి సిగ్గులేదా.?

రాష్ట్రంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కంటే కాస్త ఎక్కువగా కేవలం 700 ఎకరాల దళితుల భూములకే ఫ్రీ హోల్డు సర్టిఫికేట్లు ఇచ్చామని కలెక్టర్ మల్లిఖార్జున చెప్పడం సిగ్గుచేటని మూర్తి యాదవ్ విమర్శించారు.

చిత్తూరు జిల్లాలో లక్షకు పైగా ఎకరాలలో ఫ్రీ హోల్డు అనుమతులిచ్చారని తాను మాత్రమే 700 ఎకరాలకు పరిమితమయ్యానని ఆయన పోల్చుకోవడం దారుణమని ధ్వజమెత్తారు. విశాఖ జిల్లాలో కలెక్టర్ ఇచ్చిన భూముల విలువ వేలకోట్ల లోనే వుంటుందన్న విషయం మరువరాదని , భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గరలోనూ, ఆనందపురం , భీమిలి ఆరు లైన్ల జాతీయ రహదారి సమీపంలోని భూములు కలెక్టర్ చెప్పినట్లు విలువలేని గ్రామీణ భూములా అని ప్రశ్నించారు. కలెక్టర్ కు చిత్తసుద్ది వుంటే కుంభకోణం బయటపడ్డాక ఆనందపురంలో 22 ఎకరాలకు తాజాగా అనుమతులివ్వరని అన్నారు. మరిన్ని వందల ఎకరాల ఫైళ్లు కలెక్టర్ వద్ద సిద్ధంగా వున్నాయని, ఆయన 700 ఎకరాల మాటకే కట్టుబడితే కౌంటింగ్ ముగిసి కొత్త ప్రభుత్వం వచ్చే వరకూ ఆ ఫైళ్ల జోలికి వెళ్లకూడదని సవాల్ విసిరారు.

# ప్రజ్వల్ రేవణ్ణకు ఆరు రోజుల సిట్ కస్టడీ

### అరెస్ట్ చేసి తీసుకుని వెళ్లిన మహిళా పోలీసులు

**బెంగళూరు:** పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టు కస్టడీ విధించింది. జూన్ 6 వరకు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అశ్లీల వీడియోల కేసులో ప్రధాన నిందితుడైన ప్రజ్వల్ తన నియోజకవర్గం హాసనలో ఎన్నిక ముగియగానే విదేశాలకు వెళ్లిపోయారు. దాంతో అతడిని స్వదేశానికి రప్పించేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. స్వదేశానికి వచ్చి విచారణకు సహకరించాలని జేడీఎస్ పెద్దలు దేవెగౌడ, కుమారస్వామి హెచ్చరించిన నేపథ్యంలో.. జర్మనీ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు వచ్చిన అతడిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించారు.

అనంతరం బెంగళూరులోని కోర్టు ముందు హాజరుపర్చారు. పోలీసులు 14 రోజుల కస్టడీ కోరగా.. ప్రస్తుతం కోర్టు అతడికి ఏడు రోజుల కస్టడీ విధించింది. ఇదిలాఉంటే.. అతడిని అరెస్టు చేసిన సిబ్బంది అంతా మహిళలే కావడం గమనార్హం. ఎంపీ పదవిని, పలుకుబడిని అడ్డంపెట్టుకొని మహిళలపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అందుకే అతడిని అరెస్టు చేసే అధికారం కూడా ఆ మహిళలకే ఉందనే సందేశాన్ని ఇవ్వాలని అనుకున్నాం అని సిట్ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అశ్లీల వీడియోల కేసులో అరెస్ట్ అయిన ప్రజ్వల్ రేవణ్ణకి ఆరు రోజుల పాటు పోలీస్ కస్టడీలో ఉండనున్నారు. జూన్ 6వ తేదీ వరకూ ఆయనను కస్టడీలో ఉంచేందుకు అనుమతి లభించింది. జర్మనీ నుంచి వచ్చిన రేవణ్ణని బెంగళూరులోని కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌లోనే సిట్ పోలీసులు అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి 12.45 గంటలకు ముగ్గురు మహిళా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మహిళా పోలీసులతో ప్రజ్వల్ రేవణ్ణని అరెస్ట్ చేయించడంపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కర్ణాటక మహిళా పోలీసులు రాష్ట్రంలోని మహిళలందరికీ రక్షణ కల్పిస్తామన్న సంకేతాలిచ్చారంటూ కొందరు పొగడ్తలు కురిపించారు. ప్రజ్వల్‌ని అరెస్ట్ చేసిన వెంటనే మెడికల్ చెకప్‌కి తీసుకెళ్లారు. ఆ తరవాత ఆయనను కోర్టులో ప్రవేశపెట్టారు. 14 రోజుల పాటు కస్టడీలో ఉంచేందుకు అనుమతినివ్వాలని పోలీసులు కోర్టుని కోరారు. ఒక్కరోజు కస్టడీలో ఉంచితే చాలంటూ ప్రజ్వల్ తరపున న్యాయవాది వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు చివరకు ఆరు రోజుల పాటు కస్టడీకి అనుమతినిచ్చింది.

# పదవులకు రవీందర్ రావు, మహేందర్ రెడ్డి రాజీనామా

### - కేటీఆర్ అభినందనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. టెస్కాబ్ ఛైర్మన్ పదవికి కొండూరి రవీందర్ రావు రాజీనామా చేశారు. వైస్ ఛైర్మన్ గోంగిడి మహేందర్ రెడ్డి సైతం తన పదవికి రాజీనామా చేయడం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది. పదవులకు రాజీనామా చేసిన ఇద్దర్నీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. తెలంగాణ ప్రయోజనాలే తమకు ముఖ్యమంటూ, పదవులను గడ్డిపరకల్లా వదులుకోవడం నేర్పిన కేసీఆర్ బాటలో ఈ ఇద్దరూ తమ పదవులకు రాజీనామా చేయడాన్ని మెచ్చుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరి పదవులు కాపాడుకోవాలని ప్రలోభపెట్టినా, ఒత్తిడికి గురిచేస్తున్నా లొంగకుండా, నమ్మి నడిచిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ బాటకే జై కొట్టారని కేటీఆర్ పేర్కొన్నారు. కొండూరి రవీందర్ రావు, గోంగిడి మహేందర్ రెడ్డి తమ పదవీకాలంలో తెలంగాణలో సహకార బ్యాంకులను అద్భుతంగా నిర్వహించిన వీళ్ల పేరు రాష్ట్ర సహకార రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పదివేల కోట్ల రూపాయల రుణాలతో ఉన్న టెస్కాబ్ ను 42,000 కోట్ల సంస్థగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఇంకా చెప్పాలంటే వినియోగదారుల సంఖ్యతో పాటు, డిపాజిట్లను 3 రెట్లు పెంచి నమ్మకమైన సంస్థలుగా తయారు చేశారని తెలిపారు. టెస్కాబ్ ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపడంతో పాటు పలు అవార్డులతో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్ర కోపరేటివ్ బ్యాంక్ గా నిలిచిందన్నారు కేటీఆర్. వీరి రాజీనామా రాష్ట్ర కోపరేటివ్ రంగానికి తీరని లోటు అవుతుందన్నారు. అత్యుత్తమంగా పనిచేస్తున్న వారిని కుట్రపూరితంగా పక్కకు తప్పించడం ద్వారా తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలు ప్రకటించాలి


### గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించిన బిజెపి

**విజయవాడ :** రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై వివరాలు ప్రకటించాలని కోరుతూ గవర్నర్‌కు బిజెపి నేతలు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

పురంధేశ్వరితో పాటూ కాపు రామచంద్రారెడ్డి, సాధినేని యామిని శర్మ, బిట్ర శివన్నారాయణ, పాతూరి నాగభూషణం ఉన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో 11 మంది నేతల బృందం శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను కలిసింది. 13 అంశాలపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆర్‌బీఐ జాబితా ప్రకారం తెచ్చిన మొత్తం అప్పులు, గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు ప్రకటించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వం కార్పొరేషన్ల ఏర్పాటు చేసి అడ్డగోలుగా అప్పులు తెచ్చింది. గ్రామాల్లో పనులు చేసిన సర్పంచ్‌లు, గుత్తేదారులకు బిల్లులు కూడా ఇవ్వలేదు. కేంద్రం గ్రామీణాభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారు. మద్యంపై భవిష్యత్‌లో వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగే హక్కు గవర్నర్‌కు ఉంది. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల వివరాలు కావాలని కోరాం. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా నచ్చిన వచ్చిన వారికి ఇష్టారాజ్యంగా బిల్లులు చెల్లించారని పురందేశ్వరి ఆరోపించారు.

# కేఎస్ జవహర్ రెడ్డి...ప్రజల మనిషి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేఎస్ జవహర్ రెడ్డి ఏపీ సీఎస్ మూడు దశాబ్దాలుగా సర్వీసులో ఉన్నారు.నిర్విరామంగా సర్వీసు చేస్తున్నారు.ఒక రకంగా అజాత శత్రువు.పార్టీలకు అతీతంగా కేఎస్ జవహర్ రెడ్డినినాయకులు అభిమానిస్తారు.మంచి వ్యక్తిత్వం ఉన్నసౌమ్యుడు అంటారు. సమస్యలు పరిష్కరించడంలో పీట ముడులు విప్పడంలో చాణక్యుడిగా పేరు తెచ్చుకున్నారు. వైఎస్ఆర్ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో సమర్ధుడైన అధికారిగా గుర్తింపు పొందారు. సమర్ధతోపాటు మానవత్వం ఉన్న నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. 2014-19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు లోకేష్ మంత్రిత్వ శాఖకు ఏరికోరి జవహర్ రెడ్డినే తెచ్చుకున్నారంటే ఆయన ప్రతిభ, సమర్ధత ఎలాంటిదో అర్ధం చేసుకోవచ్చు. జగన్ ప్రభుత్వంలో జవహర్ రెడ్డి సీఎస్‌గా ఉండటాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. వ్యవస్థల మేనేజ్‌మెంట్‌తో డీజీపీని మార్చిన బాబు జవహర్ రెడ్డిని టచ్ చేయలేకపోయారు. కౌంటింగ్ నాటికి సీఎస్ పదవిలో జవహర్ రెడ్డిని లేకుండా చేయడానికి బాబు పచ్చ పన్నాగాలు పన్నుతున్నారు. సీఎస్ జవహర్ రెడ్డి రూల్స్ ప్రకారం వెళ్తారు. నిబంధనలు పాటిస్తారు. ఇలా అయితే తన ఆటలు సాగవని బాబుకు తెలుసు. అందుకే వ్యక్తిత్వ హననం చేయడం మొదలు పెట్టారు. ఆధారాల్లేని ఆరోపణలు చేయిస్తున్నారు. విశాఖలో భూములు అంటూ ప్రజల్లో పచ్చ విషాన్ని నింపాలని చూస్తున్నారు. పచ్చ నేతలతో ఆరోపణలు చేయించడం.ఆ ఆరోపణలు ఎల్లో మీడియాలో ప్రసారం అయ్యేలా చూడటంఆ మీడియా క్లిప్‌లు ఢిల్లీలో కూటమి పెద్దలకు చూపించి సీఈసీని ప్రభావితం చేయాలనే భారీ కుట్రకు చంద్రబాబు తెరలేపారు. డీజీపీని మార్చి వారి ఇష్టమొచ్చిన చోట వారి భావజాలమున్న ఎస్పీలను వేసుకుని రాష్ట్రాన్ని రావణా కాష్టం చేశారు.ఇప్పుడు సీఎస్‌ను మార్చి పోలింగ్ యంత్రాంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకునికౌంటింగ్ సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య క్రియేట్ చేయడానికే సీఎస్ జవహర్ రెడ్డిని మార్చాలనే నీచ పన్నాగం పన్నుతున్నాడు బాబు. సీఎస్ జవహర్ రెడ్డి సమర్ధత చూస్తేనే బాబుకు భయం ఆ భయంతోనే బాబు వణికిపోతున్నాడు.గత మూడు దశాబ్దాలుగా జవహర్ రెడ్డి..ఎంతో సమర్ధ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.హైదరాబాద్ రింగ్ రోడ్డు నిర్మాణంలో ముఖ్యభూమిక పోషించారు.కరోనా మహమ్మారి నుంచిలక్షలాది మంది ప్రాణాలు కాపాడిప్రభుత్వం చేత ప్రశంసలు పొందారు.వైద్యుడే ప్రధాన కార్యదర్శి అయితే..పేదవాడు నిండు నూరేళ్లు బతకొచ్చనినిరూపించారు జవహర్ రెడ్డి.గోదావరి - కృష్ణా నీళ్లతోహైదరాబాద్ వాసుల దాహర్తి తీర్చారు.ఆ సమయంలో వాటర్ బోర్డు ఎండీగాజవహర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి.పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేతో ఎయిర్ పోర్టు రాకపోకలను మరింత సులభతరం చేసిన ఘనత జవహర్ రెడ్డి కే దక్కుతుంది. మద్దివలస ప్రాజెక్టు పూర్తి చేసివేలాది మంది శ్రీకాకుళం వాసులభవితను మార్చిన ఘనత జవహర్ రెడ్డికే దక్కుతోంది. జవహర్ రెడ్డి ఇంత సమర్ధుడు కనుకనే..బాబు బెంబేలెత్తిపోతున్నాడుజవహర్ రెడ్డిని మేనేజ్ చేయడం చేతకాదు కాబట్టివ్యక్తిత్వ హననానికి పాల్పడుతూబురద జల్లుతున్నారు. జవహర్ రెడ్డి మూడు దశాబ్దాల సర్వీసుచరిత్ర ఏంటో తెలుగు రాష్ట్రాల ప్రజలకు బాగా తెలుసు ఎల్లో నేతల ఆరోపణలుదూదిపింజల్లా తేలిపోతాయి.నిప్పుకు చెద పడుతుందా.?ఆ నిప్పులాంటి ప్రజాసేవకుడు జవహర్ రెడ్డి.



# అంబులెన్స్ అందుబాటులో లేని ప్రభుత్వ ఆసుపత్రి

- అభివృద్ధికి ఆమడ దూరంలో శ్రీశైలం ప్రభుత్వ ఆసుపత్రి
- నామమాత్రపు చికిత్సలు అందుబాటులో ఉండని అంబులెన్స్
- పేదలకు భారంగా మారిన వైద్యం





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద దేవస్థానమైన శ్రీశైలం లో ప్రభుత్వ ఆసుపత్రి లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న వైద్యానికి సైతం 200 కిలోమీటర్లు దాటితే తప్ప వైద్యం అందని పరిస్థితి ఏర్పడింది. పాలకుల నిర్లక్ష్యంతో శ్రీశైలం ఇప్పటికి ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంజన్న వయసు 30 సంవత్సరాలు అతను కొబ్బరికాయలు కోయనికి చెట్టు ఎక్కి చెట్టుపై నుంచి జారి కింద పడ్డాడు కింద పడిన వెంటనే అక్కడ ఉన్న వారు సున్నిపెంట గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకొచ్చారు. డ్యూటీ డాక్టర్ భార్గవ పేషెంట్ కు పరీక్షలు జరిపి మెడ వెనుక భాగంలో తీవ్రమైన గాయము ఉన్నందున పేషెంట్ ను పెద్ద హాస్పిటల్ కు రిఫర్ చేశారు. 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా అంబులెన్స్ రిపేర్ లో ఉందని తెలిపినారు. 108 అందుబాటులో లేనందున మీరు వేరే వేరేవాహనాన్ని సిద్ధం చేసుకోండి అని తెలపడంతో ఆగ్రహించిన రోగి బంధువులు బూతులు మాట్లాడుతూ మీదికి వచ్చి అక్కడే డ్యూటీలో ఉన్న ఎంఎంఓ అతనిని భుజంపై చేయి వేసుకొని పక్కకు తీసుకెళ్తుండగా ఎంఎన్ఓ గొంతు పట్టుకొని దాడి చేసినారు. లేడీస్ సెక్యూరిటీ కూడా అతనికి సపోర్టు పోతే ఆమెపై కూడా దాడి చేశారని స్థానికులు తెలిపారు. ఆ గొడవలు అక్కడున్న షాపు మరి కొంతమంది సర్ది చెప్పి పంపించారు. పావు గంట తర్వాత అక్కడ ఉన్న వాళ్ళందరూ తీసుకొని వచ్చి దాదాపుగా 20 మంది వచ్చి ఎం ఎన్ ఓ పై దాడి చేసి చెప్పులతో కర్రలతో అతి భయంకరంగా దాడి చేసినట్లు పేర్కొన్నారు. డ్యూటీలో ఉన్న సిబ్బందిపై దాడి చేసినందుకు హాస్పిటల్ సిబ్బంది మొత్తము నిరసన తెలిపారు. బాధ్యులపై వెంటనే కేసు నమోదు చేయాలని ఆరోగ్య సిబ్బందికి రక్షణ కల్పించాలని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని బాధితులు కోరారు.

# యాదాద్రిలో నేటి నుండి అమల్లోకి డ్రెస్ కోడ్

- యాదాద్రి క్షేత్రానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు
- స్వామివారి అర్జీత సేవలో పాల్గొనే భక్తులు తప్పకుండా సంప్రదాయ దుస్తులు ధరించాలి

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఏకశిఖరవాసుడు, లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. ఇప్పటికే ఆలయ ఈవో తో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా శ్రీలక్ష్మీ యాదాద్రి నరసింహస్వామి క్షేత్రానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు. ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు ఇకనుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి కానుంది. లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. స్వామి వారి ఆలయంలో వివిధ సేవలో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించే నియమం జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా శ్రీలక్ష్మీ యాదాద్రి నరసింహస్వామి క్షేత్రానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు చేపట్టాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. తాజాగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరిగే నిత్య కల్యాణం, హెూమం, జోడు సేవలు, శ్రీసుదర్శన నారసింహ హెూమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నియమాన్ని అమలు చేయాలని దేవస్థానం నిర్ణయించింది. తిరుమల తిరుపతి దేవస్థానం



తరహాలోనే యాదాద్రిలో భక్తులు వీఐపీ బ్రేక్ దర్శనానికి కూడా డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం క్యూలైన్ లో వచ్చే భక్తులకు ఈ నియమం నుండి మినహాయింపు ఇస్తున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి డ్రెస్ కోడ్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంచేందుకే ఇలాంటి నియమాలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని



ఆయన తెలిపారు, బోర్డులోని క్యూఆర్ కోడ్ తో స్కాన్ చెస్తే ఫోన్ లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈవో భాస్కర్ రావు చెబుతున్నారు. నేటి నుండి అమలయ్యే సంప్రదాయ దుస్తుల ధరింపుపై భక్తులందరూ సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# విద్యాసంస్థల కిరాణా షాపుల: ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

**నిద్రమత్తులో మేడ్చల్ మల్కాజిగిరి విద్య శాఖ అధికారులు**



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** విద్య నేర్పే ఉపాధ్యాయులే స్కూళ్లలో టై, బెల్టు, స్కూల్ యూనిఫామ్, పుస్తకాలు, అమ్ముకుంటూ విద్యాసంస్థలను కిరాణా షాపుల చేస్తున్న స్కూల్ యాజమాన్యం, స్కూల్లో పుస్తకాల అమ్మోద్దని ప్రభుత్వం చెబుతున్న ఫిర్యాదులు చేసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రవేట్,కార్పోరేట్, సీబీఎస్సీ విద్యాసంస్థలలో బుక్స్, యూనిఫామ్స్, టైం, బెల్టు అమ్ముతూ వ్యాపారం చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. బుక్స్,యూనిఫామ్స్, టైం,బెల్టు విద్యాసంస్థల్లో అమ్మోద్దని ఇప్పటివరకు ఒక్క సర్కిలర్ కూడా విడుదల చేయకపోవడం విద్య అధికారుల నిర్లక్ష్యంగా భావించవచ్చు అని అన్నారు. మన పక్కనే ఉన్న హైదరాబాద్ జిల్లాలో ప్రవేట్,కార్పోరేట్, సిబిఎస్సి బుక్స్, యూనిఫామ్స్, టై,బెల్టు అమ్మోద్దని అమ్మితే చర్యలు తీసుకుంటామని ప్రవేట్,కార్పోరేట్,సిబిఎస్సి విద్యాసంస్థలకు నోటీసు పంపించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పట్టపగలే కార్పొరేట్,ప్రవేట్, సిబిఎస్సి విద్యాసంస్థల్లో బుక్స్, యూనిఫార్మ్స్, టై, బెల్టు అమ్ముతూ విద్యాసంస్థలలో వ్యాపారం చేస్తున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న జిల్లా విద్య అధికారులు ఇప్పటివరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గుర్తింపులేని విద్యాసంస్థలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోరు.ఓపెన్ పర్మిషన్తో తీసుకొని సిబిఎస్సి పేరు పెట్టి లక్షల్లో రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుండి వసూలు చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ సి బి ఎస్ సి విద్యాసంస్థల వ్యాపారాన్ని పెంచి పోషిస్తుంది ప్రభుత్వ విద్య అధికారులు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. కార్పొరేట్, ప్రవేట్,సిబిఎస్సి లాంటి విద్యాసంస్థలు ఏ తప్పులు చేసిన విద్య అధికారులు మాత్రం సమర్ధించుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వ విద్య అధికారుల చేతుల్లో కార్పొరేట్ ప్రైవేట్ యజమాన్యం ఉండాలి. కానీ ప్రవేట్ కార్పొరేట్ సీబీఎస్సీ లాంటి విద్యాసంస్థల యజమాన్యం చేతిలో జిల్లా విద్యాధికారులు ఉండడం సిగ్గుచేటు అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీలను అరికట్టకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాథోడ్ సంతోష్ అన్నారు.

# యాదాద్రిలో ఘనంగా ఊంజల్ సేవ

**వైభవంగా స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవం**

**ఖజానాకు రూ.39,43,778 ఆదాయం**

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి స్వయంభూ ఆలయంలో శుక్రవారం సాయంత్రం ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయంలోని వెలుపలి ప్రాకారంలో గల అద్దాల మండపంలో లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పరమ పవిత్రంగా జరిగే సేవలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. ప్రధానాలయం వెలుపల ప్రాకారం అద్దాల మండపంలో గల ఊయలలో అమ్మవారిని శయనింపు చేసి వివిధ రకాల పాటలతో కొనియాడుతూ గంట పాటు లాలిపాటలు పాడారు. స్వామికి నిత్యారాధనలు తెల్లవారుజాము 3గంటల నుంచి మొదలయ్యాయి. నిజాభిషేకంతో ఆరాధనలు ప్రారంభించి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. ఉదయం 4గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాతం, బిందె తీర్థం నిర్వహించి లక్ష్మీనారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి,



అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం సుదర్శన నారసింహ హెూమం నిర్వహించిన అర్చకులు ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం ఘనంగా జరిపించారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొండకింద కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించి, ఆ పక్కనే లక్ష్మీపుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. దేవస్థానం



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల్లో కొండపైకి చేరుకుని స్వయంభులను దర్శించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉచిత దర్శనాలు కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో స్వామి ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. శ్రీవారి ఖజానాకు రూ.39,43,778 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఏసీబీ వలలో అవి'నీటి' అధికారులు



## - అర్ధరాత్రి హైడ్రామా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల ఏసీబీ విస్తృత సోదాలతో అవినీతి అధికారుల బాగోతం బట్టబయలవుతోంది. తాజాగా, నీటి పారుదల శాఖలో నలుగురు అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బాధితుని ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగి అక్కడికక్కడే పట్టుకున్నారు. లంచం డిమాండ్ చేసిన మరో కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించుకోగా అర్ధరాత్రి వరకూ హైడ్రామా కొనసాగింది. ఆయన్ను అదుపులోకి తీసుకునే క్రమంలో ఏసీబీ అధికారులు రాత్రి వరకూ సోదాలు కొనసాగించారు. దాదాపు 4 గంటలు శ్రమించి కీలక అధికారిని పట్టుకుని మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని ఏసీబీ కార్యాలయానికి తరలించారు.

## - ఇదీ జరిగింది

అధికారులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నీటి పారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయం అధికారుల్ని ఓ వ్యక్తి దస్త్రం ఆమోదం కోసం ఆశ్రయించారు. అయితే, అక్కడే ఈఈగా పని చేస్తోన్న భన్సీలాల్, ఏఈలు నిఖేశ్, కార్తీక్ ముగ్గురూ రూ.2.5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. ఇందుకు అంగీకరించిన సదరు వ్యక్తి తొలుత రూ.1.50 లక్షలు అందించారు. ఇంకో రూ.లక్షను గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు తెలిపారు. అయితే, దీనిపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ తో నీటి పారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్ చేసిన కీలక అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం సుమారు 4 గంటలు శ్రమించి సదరు అధికారిని సైతం ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ రెడ్ హిల్స్‌లోని ఇరిగేషన్ అండ్ క్యాడ్ కార్యాలయంలో సోదాలు ముగిసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 20 మంది బృందం సోదాల్లో పాల్గొంది.



అవినీతికి పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు.

# అర్హత లేకున్నా ఆసుపత్రి నిర్వహణ

- పాలీ క్లినిక్ మెడికల్ షాపును సీజ్ చేసిన అధికారులు
- నిబంధనలను ఉల్లంఘించితే చట్టపరమైన చర్యలు
- అర్హత లేని వాళ్ళు వైద్యం చేయకూడదు













**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డాక్టర్ టి. రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్. నారాయణరావు , వెంకట్రెడ్డినగర్ వైద్యఅధికారిణి డా మంజుల , డా వైశాలి శారదానగర్ బిడికె వైద్యఅధికారిణి, పి శ్రీనివాస్ ,రెవిన్యూ పోలీస్ సిబ్బంది తో కలసి నమోదుకాని పాలీ క్లినిక్‌ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రామంతాపూర్ లోని హెచ్ పి గ్యాస్ ఎదురుగా శ్రీ సాయి పాలీ క్లినిక్‌ఎ. సురేష్, ఎంబీబీఎస్ అర్హతలు లేవని పాలీ క్లినిక్‌ను నడుపుతున్నట్లు గుర్తించారు.అదనంగా, వైద్య పరికరాల (విధానపరమైన పదార్థాలు, ఉన్నత స్థాయి స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, అనస్థీషియా ఇంజెక్షన్లు) తనిఖీ సమయంలో అందుబాటులో ఉన్నాయి. అతను సరైన అర్హతా లేకుండా, చట్టవిరుద్ధంగా చికిత్స నడుపుతున్నట్టు స్పష్టమైంది. అతను క్లినిక్‌లో పడకలను నిర్వహిస్తున్నారని ప్రత్యేక ఇన్‌పేషెంట్ నమూనా సేకరణ పాయింట్‌కి ఎదురుగా నిర్వహిస్తున్నారు.మత్తుమందు వంటి రోగులకు ఇంజెక్షన్లు, లిగ్నోకైన్, డిక్లోఫెనాక్, డిసైక్లోమైన్, ఇంజెక్షన్లు పిరాక్సికామ్ వంటి రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫ్లూరోక్వినోలోన్ యాంటీబయాటిక్స్ గుర్తించారు.అతను ఎలాంటి అనుమతి లేకుండా ల్యాబ్‌ను నడుపుతున్నారు. ప్రక్కనే ఉన్న మెడికల్ షాప్, సృజన మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, పాలీ క్లినిక్ కు అవసరమైన అన్ని మందులు, ఇంజెక్షన్లు సరఫరా చేస్తుంది మెడికల్ పెరిఫెరల్స్, సరైన ఫార్మసిస్ట్ లేకుండా నిర్వహిస్తున్నారు.యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆసుపత్రిని నడుపుతోంది, ఇది ప్రజలకు నష్టం కలిగిస్తుంది అని తెలిపారు, ఈ క్లినిక్‌లు చట్టవిరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులచే నమోదు లేకుండా చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని కూడా గమనించారు, దీంతో డీఎంహెచ్‌ఓ, బృందం పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ప్రజారోగ్యానికి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పై క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఆసుపత్రి అయిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# వైశాఖ బహుళ దశమి

## ఈరోజు హనుమాన్ పెద్ద జయంతి

### - హిందువులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు



పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. అంజన అనే ఆడ వానరం మరియు కేసరి అనే పురుష వానరం యొక్క కుమారునిగా జన్మించాడు ఆంజనేయుడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించబడింది. ఆమె బాల్యంలో , కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసుకుంటున్న వానరాన్ని చూసి , ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా , చిన్నపిల్ల అయిన అంజన వానరం పైన పండ్లు విసిరింది. హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన వానరం రూపంలో ఉన్న ముని నిజరూపం ధరించి , కోపంతో అంజనను , ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు వానరంగా మారమని శాపం ఇచ్చాడు. అంజన తను చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది. ఆ ముని శాంతించి ఆమె వానర రూపంలో ఉన్నా , ఆమెను ఎవరైతే ఇష్టపడతారో వారినే వివాహం చేసుకొని శివుని అవతారమైన శిశువుకు జన్మ ఇచ్చినప్పుడు ఆమెకు శాప విమోచనం అవుతుందని వరమిచ్చాడు. అందువలన శాపవిమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది. ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన మరుక్షణం ఆమె వానర రూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం 'కేసరి' అని , వానరములకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన వానర ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్చానుసారం వానరం మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది. అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన , ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివుడు ఆమె అభ్యర్థనను ఆమోదించాడు. ఆమె వానర ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని , కేసరినందనుడని , వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమ చాలా శక్తివంతమైనవాడు. అతను , తన తండ్రిఅయిన కేసరి , తల్లి , అప్సర అంజన యొక్క శక్తి , వాయువేగం గలవాడు. హనుమ జననం వలన అంజన శాపవిమోచనం పొందింది. భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాహాలుడు , బుద్ధిశాలి , కపిశ్రేష్టుడు , సర్వశాస్త్ర పారంగతుడు , స్వామిభక్తి పరాయణుడు , రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం , రామాయణం , పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉంది. హనుమ , ఏడుగురు చిరంజీవు లలో ఒకడు. శ్రీరాముడికి ప్రచండమైన భక్తుడు. అతను లంక రాజు రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమ కథ , మన జన్మ యొక్క రహస్యం , శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది. జన్మతః బలసంపన్నుడు అయిన ఆంజనేయుడు ఒకమారు ఉదయించుచున్న సూర్యబింబమును చూచి పండు అనుకొని తినుటకు ఆకాశమునకెగిరెను. అప్పుడు జరిగిన ఘటనలలో ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ బాలుని దవడ (హనుమ) పై కొట్టెను. అలా కొట్టడం వల్ల ఆ బాలుని దవడకు చొట్ట పడినది. చొట్ట పడిన దవడ కలిగిన వాడవడం చేత హనుమంతుడనే పేరు వచ్చింది. తన కొడుకు దెబ్బ తిన్నందుకు ఆగ్రహించి , వాయుదేవుడు వీచటం మానివేశాడు. అపుడు బ్రహ్మాది దేవతలు హనుమంతున కనేక వరాలిచ్చి వాయుదేవుని శాంతింప జేశారు. ఆంజనేయస్వామి అవతారాలు తొమ్మిది: హనుమంతుడు కూడా దుష్టశిక్షణ , శిష్టరక్షణ కోసం అవతారాలు ఎత్తాడు. అవి తొమ్మిది. హనుమన్నవావతారాలంటారు. పరాశర సంహితలో పరాశర మహర్షి వాటిని వివరించడం జరిగింది. 1. ప్రసన్నాంజనేయస్వామి. 2. వీరాంజనేయస్వామి. 3. వింశతిభుజాంజనేయ స్వామి. 4. పంచముఖాంజనేయ స్వామి. 5. అష్టాదశ భుజాంజనేయస్వామి. 6. సువర్చలాంజనేయ స్వామి. 7. చతుర్భుజాంజనేయ స్వామి. 8. ద్వాత్రింశద్భుజాంజనేయస్వామి. 9. వానరాకార ఆంజనేయస్వామి. దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయి.

# చాలా 'పెద్దమ్మ'



మొక్కితే కరుణిస్తుంది. కోరితే వరమిస్తుంది. ప్రదక్షిణ చేస్తే నీడ్కె నిలుస్తుంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ... మనసున్న తల్లి! ఆలయ ఆవరణలో కాలుపెట్టగానే అమ్మ ఒడికి చేరినంత నిశ్చింత! మహిషాసురుడనే రాక్షసుడు ముల్లోకాల్ని పీడించేవాడు. యజ్ఞయాగాదుల్ని నాశనం చేసేవాడు. రుషి పత్నుల్ని చెరబట్టేవాడు. ఇంద్రాదులను తరిమి కొట్టేవాడు. త్రిమూర్తులు కూడా ఆ ధాటికి తట్టుకోలేకపోయారు. 'పాహిమాం' అంటూ శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని ఆశ్రయించారు. మహిషుడేం సామాన్యుడు కాడు. మహా బలవంతుడు. అందులోనూ, వరగర్వంతో విర్రవీగుతున్నాడు. మహాశక్తి ముందు రాక్షసశక్తి చిన్నబోయింది. అంతిమ విజయం అమ్మవారిదే! ఆ సుదీర్ఘ పోరాటంలో అలసి సొలసిన మహాశక్తికి కాస్తంత విశ్రాంతి అవసరమనిపించింది. దుర్గమమైన అడవుల్లో...బండరాళ్ల మధ్య కొద్దిరోజులు సేదతీరింది. అదే...జూబ్లీహిల్స్‌లో ప్రస్తుతం పెద్దమ్మ దేవస్థానమున్న ప్రాంతమని స్థానిక ఐతిహ్యం. 'పెద్దమ్మ' అన్న మాట ఏ పురాణాల్లోనూ కనిపించదు. ఏ స్తోత్రాల్లోనూ వినిపించదు. ముగ్గురమ్మల మూలపుటమ్మే.. కడు పెద్దమ్మ! ఏడు ఎకరాల ఆవరణలో విస్తరించిన ఆధ్యాత్మిక క్షేత్రం...జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి! హైదరాబాద్ నాలుగు వందల సంవత్సరాల ప్రాచీన నగరం. భాగ్యనగర నిర్మాణానికి చాలా చాలా ముందే ...ఆమాటకొస్తే, వేల సంవత్సరాల క్రితమే జూబ్లీహిల్స్ ఆదిమతెగలకు ఆవాసంగా ఉండేదంటారు. వేటే జీవనంగా బతికే ఆ అమాయకులు తమ కులదేవత పెద్దమ్మ తల్లిని భక్తితో కొలిచేవారు.మంచి జరిగితే, నైవేద్యాలిచ్చి అమ్మ సమక్షంలో సంబరాలు జరుపుకునేవారు. చెడు జరిగితే, జంతు బలులతో తల్లికి శాంతులు జరిపించేవారు. కాలప్రవాహంలో ఆ తెగలు అంతరించిపోయాయి. జూబ్లీహిల్స్ అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారింది. కానీ, అలనాటి అమ్మతల్లి ఆనవాళ్లు మాత్రం మిగిలాయి. రెండున్నర దశాబ్దాల క్రితం దాకా.. ఇక్కడో చిన్న ఆలయం ఉండేదట. ఎవరైనా వచ్చి వెలిగిస్తే దీపం వెలిగేది, లేదంటే లేదు. ఆ సమయంలో... రాత్రిళ్లు అమ్మ అడుగుల సవ్వడులు వినిపించేవని స్థానికులు చెబుతారు. భక్తులకు కల్లో కనిపించి ... తనకో ఆలయాన్ని నిర్మించమని ఆదేశించిందట.

# ప్రజల కాంక్షల మేరకు పాలన

### - ఎమ్మెల్సీ మమేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రజల ఆకాంక్షల మేరకే ప్రభుత్వ పాలన ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస అధినేత కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. రాష్ట్ర చిహ్నంలో అమరువీరుల స్థూపం ఉంటే కేటీఆర్‌కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు కేసీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోందని తెలిపారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'భారాస పదేళ్ల పాలనలో కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారా?రాష్ట్రంలో నియంత పాలన ఉండదు. అందరితో చర్చించిన తర్వాతే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజల కోరిక మేరకు రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. లోటుపాట్లు, అభ్యంతరాలు లేకుండా చిహ్నం రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. అన్నీ తానే అన్నట్లు ప్రజల్లో కేసీఆర్ భ్రమలు కల్పించారు. తనకు తాను చక్రవర్తిగా వ్యవహరించారు. ఆవిర్భావ దినోత్సవానికి అమరవీరుల కుటుంబాలను పిలిచి సముచితస్థాయిలో సత్కరిస్తాం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన అందరికీ గౌరవం దక్కాలని మా ప్రభుత్వం భావిస్తోంది. ఉద్యమంలో పాల్గొన్న అందరికీ ఆహ్వానం ఉంటుందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# జయజయహే గీతం ఆమోదించడం హర్షణీయం

### ఎపిలో జగన్ అధికారంలోకి రావడం కల్ల: నారాయణ

**హైదరాబాద్ :** జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అయితే రాష్ట్ర చిహ్నం మార్చక పోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర చిహ్నం జోలికి వెళ్లకుండా.. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర గీతం కంపోజ్ చేయానికి కీరవాణిని మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కళలకు ప్రాంతీయ భేదాలు ఉండవని.. హద్దులు గీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ధ్యానం చేయడమంటే కన్యాకుమారిని కలుషితం చేయడమే అని విమర్శించారు.ఏపీ పాలిటిక్స్‌పై కూడా సీపీఐ నారాయణ స్పందించారు. ఏపీలో వైసీపీ గెలిచే అవకాశాలు లేవని జోస్యం చెప్పారు. కావాలనే విశాఖలో ప్రమాణస్వీకారం అంటూ వైసీపీ నేతలు హడావుడి చేస్తున్నారని అన్నారు. కౌంటింగ్ గురించి కూడా వైసీపీ నేతలు రెచ్చగట్టే మాటలు మాట్లాడుతున్నారని.. దాన్ని బట్టే వైసీపీ ఓడిపోతుందని తెలుస్తోందని తెలిపారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి రాకపోతే టీడీపీ అధినేత చంద్రబాబు ఇండియా కూటమితో జత కట్టాలని కోరుకుంటున్నా అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కెసిఆర్‌పై దుష్ప్రచారం

### చర్యలు తీసుకోవాలంటూ బాల్క ఫిర్యాదు

హైదరాబాద్,మే31(ఆర్ఎన్ఎ): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తూ ప్రసారం చేసిన ఓ వార్త ఛానల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలనిమాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు శుక్రవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల లిక్కర్ స్కాంకు సంబంధించిన వార్తలు ప్రచారం చేస్తూ కేసీఆర్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా పలు ఛానల్స్ కథనాలను ప్రసారం చేశాయని అన్నారు. మీడియా ఎలాంటి నిర్ధారణ లేకుండా గొప్ప నాయకుడిపై అసత్యాలతో కూడిన వార్త కథనాలను ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఇకనైనా మీడియా నిర్ధారణ చేసుకొని వార్త కథనాలు ప్రసారం చేయాలని బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. కాగా.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు, పార్టీలో ఆయన సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకే తామంతా కలిసి పనిచేశామని టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు.

# జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేశ్ కెసిఆర్ చిత్రం

### - పాటను ఆవిష్కరించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**హైదరాబాద్ :** జబర్దస్త్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ ( కేశవ చంద్ర రమావత్ ) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సినిమా హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్ శుక్రవారం వెళ్లి ఆయన్ను కలుసుకున్నారు.

రాకింగ్ రాకేశ్‌తోపాటు, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, జోర్దార్ సుజాత, సింగర్లు విహ, గీత, రచయిత సంజయ్ మహేశ్‌లు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలుగు తేజం పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దామోదర్‌రావు, బీఆర్ఎస్ నేతలు బోయిన్‌పల్లి వినోద్ కుమార్, సంతోశ్ కుమార్, మధుసుధనచారి, దేశపతి శ్రీనివాస్, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో మోసం చేశారు: బిజెపి

**ఆదిలాబాద్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేసిందని ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పాయలశంకర్ విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక పోగా నిరుద్యోగు లకు భృతి ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించలేదన్నారు. ఫసల్‌భీమా కింద డబ్బులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. అలాగే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో చిత్తశుద్ధి లేదన్నారు.

# దశాబ్ది వేళ సుందరీకరణ పనులు

**నల్లగొండ :** తెలంగాణ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకుని జూన్2 నుంచి ప్రారంభంకానున్న దశాబ్ది ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో విజయవంతానికి చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతోపాటు రహదారులవెంట మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బంది ఆదేశాలిచ్చారు. నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఇప్పటికే ఆదేశించారు.

పట్టణంలో కొనసాగుతున్న రోడ్ల విస్తరణ, జంక్షన్ల సుందరీకరణ, అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. దశాబద్ది ఉత్సవాల వేళ మొత్తం మొక్కలను నాటడం, లైటింగ్, సుందరీకరణ పనులు పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సుందరీకరణ గురించి మునిసిపల్ కమిషనర్, ఏజెన్సీ వారితో కలెక్టర్ చర్చించి వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. సబ్‌స్టేషన్ ఎదుట డ్రైనేజీ పనులను వేగంగా చేపట్టాలన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక గోడ పత్రిక ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముద్రించిన గోడ పత్రికను మాదాపూర్ అదనపు ఉప పోలీసు కమీషనర్ ఎస్. జయరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించి, ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం 1988 మే 31నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం నినాదం పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం అనే నినాదంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల 18 రకాల క్యాన్సర్ లకు గురవడంతో పాటు గుండె జబ్బులు, టీబీ, ఊపిరితిత్తులు, అల్సర్, ఉదరకోశ వ్యాధులు, కిడ్నీ , మధుమేహం, దంత, నోటివ్యాధుల లాంటి వాటి బారిన పడతారని పేర్కొన్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి,హాని కలుగుతుందని, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. తద్వారా జీవన ప్రమాణం తగ్గుతుందని యువతి యువకులలో ఈ ఉత్పత్తుల వినియోగం వల్ల నపుంసకత్వం పెరిగి, సంతానోత్పత్తి సామర్థ్యం కోల్పోతున్నారని, తాజా నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్,జీవి. రావు, బాలన్న, శ్రీమతి నేమాని విశ్వశాంతి, జీకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### ఎస్పీ డా.శ్రీ.బి.బాలస్వామి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జూన్ 01వ తేది నుండి 30 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## ఎన్నికల నియమావళి లోబడి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జూన్ 2 న ఉన్నందున శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సిబ్బంది విధులకు తుచ తప్పకుండా హాజరుకావాలని , తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్టేజి ఏర్పాటు , లైటింగ్ ,మైకు ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవని చెప్పారు. ఈ కార్యక్రమం డిఆర్ఓ పద్మ శ్రీ, ఏవో యునాస్ , మెదక్ ఆర్డిఓ రమాదేవి, మెదక్ తాహాసిల్దార్ శ్రీనివాస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ...ఉదయం 8:55 నిమిషాలకు అమర వీరుల స్మారక స్థూపనికిసమీకృత జిల్లా కార్యాలయ సముదాయము లో తెలంగాణ అమర వీరులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిస్తారు. ఉదయం 9 గంటలకు జాతీయ పతాకవిష్కరణ 9 :1 గౌరవ వందనం స్వీకరణ లాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## మంథని ఎంపీ ఓపై ఆరోపణలు చేసిన పంచాయతీ కార్యదర్శులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని 34 గ్రామపంచాయతీలు ఉండగా ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంపిఓపై ఆరోపణలు వ్యక్తం చేసినారు పెద్దపల్లి జిల్లా నుండి వచ్చిన ఎంక్వయిరీ ఆఫీసర్లు ప్రతి ఒక్క కార్యదర్శిని పిలిచి వివరాలు అడగగా వారు ప్రతి ఒక్కరూ ఎంపిఓ ఆరోపణలను వారికి జరిగిన వివరాలను చెప్పినారు ఈ కార్యక్రమంలో మంథని మండలంలోని 34 గ్రామపంచాయతీలు ఉండగా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షులు వేణు మిగతా కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు

## ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయం

### - ఆచార్య గోన నాయక్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గత మూడేళ్ల కాలంలో తెలుగు శాఖ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శాఖాధ్యక్షులుగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు చేసిన సేవలు ప్రసంశనీయమని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులుగా శుక్రవారం తన పదవీకాలం పూర్తయిన సందర్భంగా అధ్యాపకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఒక వైపు శాఖాధ్యక్షులుగా తన విధులను నిర్వర్తిస్తూనే, మరొకవైపు పాఠాలు చెప్తూ, పరిశోధన చేయిస్తూ, వ్యక్తిగతంగా తాను రచనా వ్యాసంగాన్ని, సాహిత్య కార్యక్రమాల్ని కొనసాగించిన కార్యదక్షులుగా ఆచార్య దార్ల ను సమావేశానికి అధ్యక్షత వహించిన ఆచార్య గోనానాయక్ వ్యాఖ్యానించారు. తెలుగు శాఖతో తనకు మూడు దశాబ్దాల పాటు అనుబంధం ఉందనీ, ఆచార్యులు కొత్తపల్లి వీరభద్రరావు, జి.వి.సుబ్రహ్మణ్యం, ముదిగొండ వీరభద్రయ్య, బేతవోలు రామబ్రహ్మం వంటి గొప్పవాళ్ళు శాఖాధ్యక్షులుగా పనిచేసిన వరుసలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పని చేసి, చక్కని సమర్థుడని పేరుతెచ్చుకున్నారని సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవీయ శాస్త్రాల విభాగం పీఠాధిపతి ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు వ్యాఖ్యానించారు. కరోనా సమయంలో శాఖాధ్యక్షులుగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. తన కాలంలో ఐదుగురు నూతన అధ్యాపకుల నియామకం జరిగింది. ఆన్లైన్ నుండి ఆఫ్లైన్ తరగతులు జరుపుకొనే సంధికాలంలో అధ్యక్షులుగా ఆచార్య దార్ల చక్కని సమన్వయంతో పనిచేశారని అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య దార్లను ఘనంగా సత్కరించారు. శనివారం నుండి నూతన శాఖాధ్యక్షులుగా కొనసాగబోయే ఆచార్య పిల్లలమర్రి రాములుకి ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు శాఖాధ్యక్షుల నియామక పత్రాన్ని అందించారు. తన విధులనేవి ఉద్యోగంలో భాగమేననీ, ఆ పదవిలో ఉన్న వారెవరైనా అందరి సహకారం వల్లనే శాఖను అభివృద్ధిపథంలో నడిపించడం సాధ్యమౌతుందని, తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డి.విజయలక్ష్మి, ఆచార్య వంగరి త్రివేణి, డా.బి.తిరుపతి, డా.బి.భుజంగరెడ్డి, డా.పి.విజయ్ కుమార్, డా.బి.లత, స్వాతి, దయాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూన్ 8 తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### మంథని ఇన్చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు



**మంథని (ప్రశ్నన్యూస్)** మంథని కోర్టులో జూన్ 8 తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయ వంతం చేయటానికి ఎర్పాటు చేసిన సమావేశంలో న్యాయ వాదులు,క్షక్షి దారులు సహకరించాలని కోరారు,రాజీ చేసుకోదగ్గ సివిల్,క్రిమినల్ కేసులతో పాటు,క్షణికావేశంలో చేసిన చిన్న నేరాల తో పాటు బ్యాంకుల ఋణాల సంబందించిన కేసులు, చెక్ బౌన్సు కేసులు,మోటారు వాహనాల ప్రమాద బీమా కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్ ఉపయోగించుకోలని కోరారు, ఈ సమావేశంలో ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ ధృవ,బార్ అసోషియేషన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్.హరిబాబు,ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి తో పాటు న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కారించాలి

### సిఎం కు కరీంనగర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారించాలని శుక్రవారంనాడు సిఎం కు కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ అధ్యాపకులతోపాటు అతిథి అధ్యాపకుల సైతం విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేపట్టడంతోపాటు, ఉత్తమ ఫలితాలు సాధించడంలో సైతం కీలకపాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి కి సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల్లో గత పదేళ్లుగా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 406 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో1654 మంది, జగిత్యాల జిల్లాలలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 56 మంది అర్హులైన వారిని అతిథి అధ్యాపకులుగా నియమించి, బోధన కొనసాగిస్తున్నారు. పదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులకు పీరియడ్ వారిగా వేతనం చెల్లించడంతోపాటు, పండుగల సెలవులు, వేసవి సెలవుల్లో పీరియడ్లు తగ్గడంతో వేతనంలో కోత పడుతోందని జీవన్ రెడ్డి అన్నారు. రెండు, మూడు నెలలకు ఒకసారి వేతనాలు చెల్లిస్తుండడంతో అతిథి అధ్యాపకుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో దుర్భర జీవితం గడుపుతున్నాయన్నారు. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో అతిథి అధ్యాపకుల పోస్టుల రెన్యూవల్ అవుతాయో లేదోననే ఆందోళన కూడా ఉంటుందని తెలిపారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఇంటర్మీడియేట్ విద్యను బలోపేతం చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తూ, అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఎంతో ఉన్నదని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులను జూన్ నెలలో ఆటో రేనివల్ ప్రక్రియ చేపట్టే విధంగా, కళాశాలలు ఆరంభం అవుతున్న పరిస్థితులలో బోధనకు ఇబ్బందులు ఏర్పడకుండా తక్షణమే అతిథి అధ్యాపకుల కొనసాగిలపు ఉత్తర్వులు జారీ చేయటంతోపాటు తరగతి పీరియడ్ నేతన చెల్లింపు విధానం తొలగించి, ప్రతి నెలా క్రమంగా వేతనం (12 నెలలకు) చెల్లించే విధానం అమలు చేయాలిని కోరారు. అంతేకాకుండా రెగ్యులర్ అధ్యాపకులతో సప్లమెంటరీ పేపర్ వాల్యూవేషన్లో అవకాశం కల్పించి, సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుక్రవారం సీఎం కు పంపిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## భారీ అగ్ని ప్రమాదం లక్షల్లో ఆస్తి నష్టం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో గల బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు 20 నిమిషాల పాటు మంటలు భారీగా చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో షెడ్ లోని 20 బైకులు అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో సుమారు రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. అనంతరం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## పిల్లలకు చేప ప్రసాదం ఇప్పించకండి

### బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అనురాధ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లో ప్రతి సంవత్సరం మృగశిర కార్తె రోజు ఆస్తమాతో బాధ పడుతున్న వారికి "చేప ప్రసాదం" ఇస్తారు,అదోక మూఢనమ్మకం. గతం లో "చేప మందు" అని అనే వారు, ఔషధాలు లేవు అని బాలల హక్కుల సంఘం ద్వారా నిర్ధారణ అయ్యాక "చేప ప్రసాదం"గా పిలుస్తున్నారు. ప్రసాదం తో ఆరోగ్యము బాగు అయినట్టు ఇప్పటివరకు ఎక్కడ నిర్ధారణ కాలేదు. 2015-16 సంవత్సరంలో ఆ "చేప ప్రసాదం" లో ఎలాంటి ఔషధాలు లేవు అని ఉన్నవి కేవలం గోధుమ పిండి, పసుపు, కాస్త నూనె మాత్రమే అని ప్రభుత్వ ఆహార ప్రయోగశాల నిర్ధారించింది. తల్లిదండ్రులకు బాలల హక్కుల సంఘం విజ్ఞప్తి చేసింది. దయచేసి పిల్లలకు ఈ" చేప ప్రసాదం" వేయించ వద్దు. దానివల్ల రకరకాల ప్రమాదాలు ఉన్నాయి. చేపను మింగడం, ఒక్కొసారి గొంతు లో ఇరికి ఊపిరి ఆగిపొతుంది, ఒకరి నోట్లో పెట్టిన చేయి తో ఇంకోకరి నోట్లో పెట్టడం ద్వారా కొన్ని రకాల అంటు వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఔషధంగా గుర్తించని ఏ పదార్థాన్ని పిల్లలకు ఇవ్వకూడదు,అది నేరం. పిల్లలకు ఈ "చేప ప్రసాదం" ఇవ్వకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అనురాధ రావు డిమాండ్ చేశారు.

## అత్యాచారం కేసులో నిందితులకు 20 సంవత్సరాల శిక్ష



**జగిత్యాల(ప్రశ్నా న్యూస్)** అత్యాచారం కేసులో నిందితులకు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు రూ 5000 జరిమాన విధిస్తూ శుక్రవారం న్యాయమూర్తి సుగాలి నారాయణ సంచలన తీర్పు వెలువరించారు. జగిత్యాల బీర్పూర్ పోలీస్ స్టేషన్ కి చెందిన బాధితురాలు తన అమ్మమ్మ ఊరైన తీగల ధర్మారం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిదిలోని గ్రామంకు సైకిల్ పై వెళ్లేది. ఈ క్రమంలో తేదీ 11-02-2018 రోజున సాయంత్రం 4 గంటల సమయంలో వెళ్లగా అక్కడ వాళ్ళ అమ్మమ్మ ఇంటి వద్ద లేకపోవడంతో పొలం వద్దకు వెళ్లిందని తెలుసుకొని వెళ్ళగా తీగల ధర్మారం గ్రామ శివారులో కి వచ్చే సరికి మేర నగేష్ , కొమ్మిర సాయిలు అనే ఇద్దరు కలిసి బాధితురాలని బలవంతంగా చేయి పట్టుకుని పక్కనే ఉన్న మామిడి తోటలకు లాక్కొని వెళ్లి అత్యాచారం చేశారు. బాధితురాలి అరుపులు విని అక్కడే పక్క పొలంలో పని చేస్తున్న మహేష్ వెళ్లగా మహేష్ ను చూసి ఇద్దరు నిందితులు పారిపోయారు. బాధితురాలకు జరిగిన విషయం తన అన్నయ్య, అమ్మమ్మ , వాళ్ళ అక్కకు తెలిపి అదే రోజు రాత్రి జరిగిన విషయం గురించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు కేసును విచారించారు. శుక్రవారం పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుగాలీ నారాయణ నిందితుని పై నేరం రుజువు కాగా నిందితులకు 20 సంవత్సరాల చొప్పున కఠిన కారగార శిక్ష,రూ 5000 జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో అడిషనల్ పీపీ గా మల్లేశం,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సి ఎం ఎస్ ఎస్.ఐ రాజు, నాయక్, సి ఎమ్ ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్ , కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ లు నిందితులకి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. కేసులో శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్నికల ఫలితాలతో.. తేలనున్న రాజధాని వ్యవహారం

**విజయవాడ :** ఎపి రాజధాని అమరావతా..విశాఖపట్టణమా.. ఇప్పుడీ ప్రశ్న మళ్లీ మొదలయ్యింది. ఎన్నికల ఫలితాలతోనే దీనికీ స్పష్టత రానుంది. జగన్ అధికారం చేపడితే చలో విశాఖ..చంద్రబాబు అయితేనే అమరావతి..ఇదీ పరిస్థితి. ఫలితాలతోనే రాజధాని కూడా స్పష్టం అవుతుంది. మొత్తానికి ఆంధ్రప్రదేశ్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. పాలనాకేంద్రం అన్నది లేకుండా ఐదేళ్ల కాలం గడిచిపోయింది. ఇక ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేదు. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత కొన్నాళ్లుగా సాగుతోంది. రాజధాని అంటూ ఒకటి లేకుండా చేసి..అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ సిఎ వైఎస్ జగన్ ప్రతిపాదనను మంత్రులు, అధికారులు తానా అంటే తందానాలాగా ప్రచారం చేపట్టారు. ఇప్పుడు ఎన్నికలు ముగిసాయి. నాలుగున ఫలితాలు రానున్నాయి. కొత్త ప్రభుత్వం వస్తేనే అమరావతి ముందుకు వస్తుంది. జగన్ మళ్లీ అధికారం చేపడితే వివాఖను రాజధాని చేయడం ఖాయం. విశాఖ రాజధాని అంటున్న సిఎం జగన్ ఎప్పుడు అటువైపు వెళతారన్నది ఫలితాలతో తేలనుంది. గత ఐదేళ్లలో రాజధాని, పాలనాకేంద్రాలపై ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలతో ఏం జరుగుతుందో ప్రజలకు తెలియలేదు. ఓ వ్యూహం ప్రకారం ప్రజలకు, పాలకులకు మధ్య సంబధాలు లేకుండా చేశారు. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తెలుసుకునే పరిస్థితి లేకుండా చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే పరిస్థితి లేకుండా పోయింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండరన్న ఆరోపణలుఉన్నాయి. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో నేతలు లేరు

. వారు చెప్పిందే వేదంలాగా..తాము పట్టిన కుందేటికి మూడు రాజధానులు అన్న చందంగా పాలన సాగించారు. చివరకు రాజధాని లేకుండా చేసుకున్నారు. అందుకే అక్కడ ఆందోళనలు కొనసాగాయి. అయినా ప్రభుత్వం చలించలేదు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి పాలనా వ్యవహారాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేసారు. జగన్ ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదు. నిరంకుశ పాలన సాగుతున్నా ప్రశ్నించేవారు లేకుండా పోయారు. అలాగే ప్రశ్నించే వారిని ద్రోహులుగా చిత్రీకరించారు. ఇక అమరావతికి సంబంధించి ...రాజధానిగా అమరావతినే కొనసాగించాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని ఉపసంహరిం చాలని డిమాండ్ చేస్తూ నాలుగేళ్లుగా సాగిస్తున్న ఉద్యమంలో పోలీసుల కేసులు పెరిగాయి. పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోతోంది.

# నేను చనిపోతే కన్నీళ్లు కార్చొద్దు

కోసం చనిపోతే, ఎవరూ బాధపడొద్దని అన్నారు. 50 రోజుల పాటు జైలులో ఉండటంతో ఆరోగ్యం చాలా వరకూ క్షీణించిందని, బరువు తగ్గిపోయానని ఆయన తెలిపారు. చక్కెర వ్యాధికి ఔషధాలు తీసుకోడానికి కూడా తనకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. నియంతృత్వం నుంచి దేశాన్ని కాపాడేందుకు తాను జైలుకు వెళ్లడం గర్వంగా ఉందని అన్నారు.'నేటికి 21 రోజులు పూర్తవుతాయి, రేపు నేను జైలుకు వెళ్తాను ఈసారి ఎన్ని రోజులు జైల్లో ఉంటానో నాకు తెలియదు కానీ, నా ఉత్సాహం ఇంకా ఎక్కువవుతుంది నియంతృత్వం నుంచి దేశాన్ని కాపాడేందుకు తాను జైలుకు వెళుతున్నాను, అందుకు గర్వంగా ఉంది, వారు నన్ను చాలాసార్లు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారు కానీ ఏం చేయలేకపోయారు, నేను జైల్లో ఉన్నప్పుడు పలు రకాలుగా వేధించారు, ఔషధాలు ఇవ్వకుండా అడ్డుకున్నారు, 20 ఏళ్లుగా నేను డయాబెటిస్‌తో బాధపడుతున్నాను. పదేళ్ల నుంచి రోజుకు నాలుగుసార్లు ఇన్సులిన్ తీసుకుంటున్నాను కానీ, జైల్లో ఉండగా చాలా రోజులు నాకు ఇన్సులెన్స్ ఆపేశారు దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు 300 నుంచి 325కి చేరాయి. కొద్ది రోజుల పాటు ఇదేస్థాయిలో చక్కర ఉంటే కిడ్నీలు, కాలేయం దెబ్బతింటాయి, వాళ్లు ఏం చేయాలనుకుంటున్నారో ఎందుకు ఇలా చేస్తున్నారో నాకు తెలియదు' అని కేజ్రీవాల్ అన్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి నుంచి వెళ్లి సరెండర్ అవుతాను, ఈసారి వేధింపులతో పాటు హింసించే అవకాశం ఉంది. అయినా నేను తలవంచను, నేను ఎక్కడ ఉన్నా ఢిల్లీ పనులు నిలిచిపోనివ్వను. మీ ఉచిత కరెంటు, మొహల్లా క్లినిక్‌లు, ఆసుపత్రులు, ఉచిత మందులు, చికిత్స, 24 గంటల కరెంటు ఇంకా అనేకం కొనసాగుతాయి జైలు నుంచి తిరిగి వచ్చిన తర్వాత నేను ప్రతి తల్లికి, సోదరికి ప్రతి నెలా రూ.1000 పథకం మొదలుపెడతాను, జైలుకు వెళ్లే సమయానికి 70 కిలోల ఉండే నా బరువు ప్రస్తుతం 64 కిలోలు ఉంది' అని అన్నారు.

# రేవంత్ రెడ్డికి దారేది.?

ఎంత పట్టుదలగా ఉన్నారో తెలంగాణ గేయం, చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాల మార్పునకు చేస్తున్న కసరత్తే నిదర్శనమని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. తెలంగాణ గేయానికి కీరవాణి సంగీతం వివాదాస్పదమవుతున్నా తగ్గడం లేదని చిహ్నంపై ఎలాంటి అభ్యంతరాలు లేకపోయినా అవి రాచరిక పోకడలు అని తనకు తాను నిర్ణయించేసుకుని మార్చేస్తున్నారని అంటున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా అదే కారణంతో మారుస్తున్నారు. ఇదంతా తెలంగాణపై కేసీఆర్ ముద్రను చెరిపేయడానికేనని అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ క్రమంలో ఆయన వివాదాస్పదమవుతున్నారు. చివరికి పరిస్థితి రివర్స్ అయ్యేలా మారడంతో చిహ్నం గురించి మాత్రం ప్రస్తుతానికి వెనక్కి తగ్గారు.

### తనదైన ముద్ర వేయడమే ముఖ్యం - పాత ముద్రల్ని చెరిపేయడం కాదన్న అభిప్రాయం

కొత్తగా అధికారం వచ్చిన వారు తమ రాజకీయ ప్రత్యర్థుల ముద్రను చెరిపేయాలనుకోవడం కాకుండా తమదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తేనే సక్సెస్ అవుతారనేది రాజకీయ నిపుణుల అంచనా. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తర్వాత సీఎం అయిన వైఎస్, చంద్రబాబు ముద్రను చెరిపేయాలని అనుకోలేదు. తనదైన ముద్ర వేయాలనుకున్నారు. ఫలితంగా చంద్రబాబు రెడీ చేసి పెట్టిన ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టులను పూర్తి చేశారు. ఇతర ప్రాజెక్టులను కూడా పూర్తి చేశారు. అందుకే వైఎస్ ముద్ర కూడా ఇప్పటికీ అలాగే ఉంది. కానీ జగన్ అలాంటి ప్రయత్నం చేయకపోవడంతో విధ్వంసమే ఆయన ముద్ర అన్న పేరు స్థిరపడింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా ఈ లాజిక్ ను మిస్సవుతున్నారు. ఆయన కూడా కేసీఆర్ పేరు చెరిపేయాలనుకుంటున్నారు కానీ తనదైన ముద్ర వేయాలని అనుకోవడం లేదు. నిజానికి రేవంత్ రెడ్డికి దానికి స్కోప్ ఉంది. రేవంత్ రెడ్డి తనదైన ముద్ర వేయడానికి తెలంగాణలో వనరులు ఎన్నో ఉన్నాయని ఇప్పటికే ఆరు నెలలు గడిచిపోయిందని అంటున్నారు. ఈ ఆరు నెలల్లో ఆయన చేసిన అభివృద్ధి పనులేమీ కళ్ల ముందు కనిపించడం లేదు. కానీ పేర్లు మార్చడం చిహ్నాల్ని మార్చడానికి మాత్రం హడావుడి చేస్తున్నారు. కేసీఆర్ ను కాదని ప్రజలు రేవంత్ కు చాన్సిచ్చారంటే అది ఖచ్చితంగా కేసీఆర్ ముద్రను చెరిపేయాలని మాత్రం కాదు తమ జీవితాల్ని మరింత మెరురుగుపరుస్తారనే. ఈ విషయాన్ని సీఎం రేవంత్ గుర్తు చేసుకోవాలన్న సూచనలు వినిపిస్తున్నాయి.

### మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ పెరిగే చాన్సిచ్చారా.?

రేవంత్ రెడ్డి రాజకీయంగా మాస్టర్ మైండ్ కానీ ఆయన ఇప్పటి వరకూ ప్రతిపక్ష నేతగానే రాజకీయాలు చేశారు. ఎప్పుడూ అధికారంలో లేరు. తొలి సారి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఆయన అధికార పార్ట నేతగా రాజకీయాలు చేయాల్సి ఉంది. అలా చేస్తున్నారా లేదా అన్నది తెలియదు కానీ తెలంగాణ సెంటిమెంట్ అంశాన్ని మళ్ల రేపడానికి ఓ అవకాశం మాత్రం కల్పిస్తున్నారన్న అభిప్రాయం మాత్రం బలంగా వినిపిస్తోంది. చార్మినార్, కాకతీయ కళాతోరణాలపై రాచరికం అంటూ వ్యతిరేకత పెంచాలనుకోవడం కాస్త అతిశయోక్తి లాంటిదే అవుతుంది. ప్రజల్ని కన్విన్స్ చేయడం కష్టం. గేయం విషయంలో కేసీఆర్ అధికారికంగా గుర్తించలేదు కాబట్టి ఆ విషయంలో సమర్థించుకోవచ్చని అంటున్నారు. మొత్తంగా సెంటిమెంట్ రాజకీయాలకు మళ్లీ రేవంతే చాన్సిచ్చారని అది వ్యూహాత్మక తప్పిదమేనని అనిపిస్తే అందులో తప్పేమి ఉండకపోవచ్చంటున్నారు.

# కీలక నేతలకు జగన్ పిలుపు

బయటకు రావడం, ఎల్లో మీడియా సహకారంతో టీడీపీ శ్రేణులు రెచ్చిపోవడం, రాష్ట్రంలో కొన్నిచోట్ల కీలక బదిలీలు, పోస్టల్ బ్యాలెట్ పై వైసీపీ న్యాయపోరాటం ఇలా ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. వీటన్నిటిపై ఆయన ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూనే ఉన్నారు. నేరుగా పార్టీ కీలక నేతలతో ఆ సమాచారంపై చర్చించనున్నారు.

### గెలుపు అంచనాలు పక్కా

ఇక పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని చెబుతున్న జగన్ ఎన్ని సీట్లలో గెలుస్తున్నారనేది ఇప్పటికే అంచనాలు వెల్లడించారు. ఐ ప్యాక్ సమావేశంలో 2019 లో గెలిచిన స్థానాలు కంటే ఎక్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేసారు. అనేక సర్వే సంస్థలు క్షేత్ర స్థాయి సమాచారం ఆధారంగా ఆ లెక్కలు జగన్ వెల్లడించినట్లు తెలుస్తోంది. విదేశీ పర్యటనలో ఉన్న సమయంలోనూ పలువురు ముఖ్య నేతలు జగన్ తో టచ్ లోకి వెళ్లారు. ఆ సమయంలోనూ తాను గతంలో చెప్పిన నెంబర్ రాబోతోందని జగన్ మరోసారి స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో ఇక, నేడు జరిగే ముఖ్య నేతల సమావేశంలో జగన్ అధికారం పైన ఏం చెప్పబోతున్నారనేది మరింత ఉత్కంఠ పెంచుతోంది.

# కౌంటింగ్‌కు ముందే అభ్యర్థులు తమ నియోజకవర్గాలకు చేరుకోవాలి

దిశానిర్దేశం చేశారు. అంతకుముందు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి విజయంలో సందేహాలు అవసరం లేదని, అలాగని శ్రేణులు ఉదాసీనంగా ఉండరాదని అన్నారు. కౌంటింగ్ సమయంలో టెన్షన్ పడొద్దని, ఎవరూ తొందరపాటు చర్యలకు దిగొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఒకే వేదికపై సోనియా గాంధీ.. కేసీఆర్.?

రాసిన లేఖనూ కేసీఆర్‌కు ఇచ్చామని పేర్కొన్నారు. 2వ తేదీన ఉదయం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్, సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయబోయే రెండు కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశామని హర్కర అన్నారు. దశాబ్ది ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో నిర్వహించడానికి ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.

ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరినీ ఈ దశాబ్ది ఉత్సవాల కోసం ఆహ్వానిస్తోన్నామని హర్కర వేణుగోపాల్ చెప్పారు. ఈ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఎంతో ఉందని వ్యాఖ్యానించారు. దశాబ్ది వేడుకలను కనివినీ ఎరుగని విధంగా నిర్వహించబోతోన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహ్వానం పట్ల కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. ఈ వేడుకలకు హాజరవుతానని తెలిపారు. కాగా- కేసీఆర్ ఈ కార్యక్రమానికి హాజరైతే సోనియా గాంధీతో కలిసి తొలిసారిగా వేదికను పంచుకున్నట్టవుతుంది. గతంలో ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన తరువాత ఆయన తన కుటుంబంతో సహా ఢిల్లీ వెళ్లి సోనియాను కలుసుకున్న విషయం తెలిసిందే.

# దేశంలో నేడే చివరి దశ పోలింగ్

ఝూరండ్ లో 3, ఛండీగఢ్ లో ఒక లోక్ సభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.

చివరి దశ ఎన్నికల్లో పోటీ పడుతున్న వారిలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తదితరులు ఉన్నారు. ఏడో దశ పోలింగ్ లో 10.06 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు. పోలింగ్ తీరును పర్యవేక్షించేందుకు 172 మంది ఎన్నికల పరిశీలకులను నియమించారు. 2,707 ఫ్లయింగ్ స్క్వాడ్లను, 2,799 స్టాటిక్ సర్విలెన్స్ టీమ్ లు, 1,080 నిఘా బృందాలు, 560 వీడియో మానిటరింగ్ టీమ్ లను ఏర్పాటు చేశారు. రహదారి తనిఖీల నిమిత్తం దాదాపు 1,100కి పైగా చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

# ఉదయం బాధ్యతలు.. సాయంత్రం పదవి విరమణ

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ప్రింటింగ్ అండ్ స్టేషనరీ డీజీ హోదాలో ఏబీవీ పదవీ విరమణ పొందారు. విజయవాడ ముత్యాలంపాడులోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏబీవీ సాయంత్రానికి పదవీ విరమణ పొందడం ప్రాధాన్యం సంతరించుకుంది. బాధ్యతలు స్వీకరించిన రోజే ఏబీ వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీని కలిసి పలువురు అధికారులు, స్నేహితులు, అభిమానులు సంఘీభావం తెలిపారు. ఏబీవీని కలిసి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎబీవీని కలిసి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. వీరిద్దరూ ఒకే బ్యాచ్‌మేట్స్ కావడంతో పరస్పరం క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఏబీవీని ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. కాగా, ఐపీఎస్ అధికారి అయిన ఏబీ వెంకటేశ్వరరావు సీనియారిటీ పరంగా ప్రస్తుతం పోలీస్ శాఖలో డీజీ ర్యాంకులో ఉన్నారు. గతంలో ఇంటెలిజన్స్ చీఫ్ గా ఉన్న ఆయన పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. దాంతో వైసీపీ సర్కారు ఆయనపై రెండు పర్యాయాలు సస్పెన్షన్ విధించింది. ఈ క్రమంలో ఏబీ పట్టువిడవకుండా న్యాయపోరాటం సాగించారు. ఆయన న్యాయపోరాటం ఫలించి క్యాట్ ఉత్తర్వులపై తాము జోక్యం చేసుకోబోమని ఏపీ హైకోర్టు స్పష్టం చేయడంతో ప్రభుత్వం ఆయనకు పోస్టింగ్ ఇవ్వక తప్పలేదు.

# నేటి నుండే ట్యాంక్ బండ్‌పై స్టాల్స్

కార్యదర్శి శాంతి కుమారి ఏర్పాట్లను పరేడ్ గ్రౌండ్స్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నేడు సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్లను ఏర్పాటు చేయిస్తున్నట్లుగా చెప్పారు. ఆ స్టాళ్లతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని సీఎస్ చెప్పారు. ట్యాంక్ బండ్ పై ఈ వేడుకలు జూన్ 2న రాత్రి 11 వరకు కొనసాగుతాయని వెల్లడించారు. 2వ తేదీ సాయంత్రం 7 గంటలకు ట్యాంక్ బండ్ పై వెలుగులు విరజిమ్మేలా టపాకాయలు కాల్చుతారని, కార్నివాల్ ఏర్పాటు చేయబోతున్నట్లుగా సీఎస్ వెల్లడించారు. ట్యాంక్‌బండ్‌పై స్వయం సహాయక బృందాలకు (సెల్ఫ్ హెల్స్ గ్రూప్) చెందిన హస్తకళా ఉత్పత్తులు, చేనేత కళల స్టాళ్లు ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఇంకా నగరంలోని ప్రముఖ హోటళ్ల ఫుడ్ స్టాళు, పిల్లలు ఆడుకోవడం కోసం ప్లేయింగ్ జోన్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు కళారూపాల కార్నివాల్ జరుగుతుందని వెల్లడించారు. లేజర్ షోతో పాటు 5 వేల మంది ట్రైనీ పోలీసులు బ్యాండ్ ప్రదర్శన చేస్తారని సీఎస్ తెలిపారు. జూన్ 2 ఉదయం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీకి సన్మానంతో పాటుగా రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరిస్తారని సీఎస్ చెప్పారు. మరోవైపు, పరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో పాల్గొనడం కోసం ఉద్యమకారులతో సహా రాష్ట్రానికి చెందిన ప్రముఖులకు ఆహ్వానం పంపించారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపారు. ప్రోటోకాల్ అడ్వైజర్ ద్వారా రేవంత్ రెడ్డి రాసిన ఆహ్వాన లేఖను మాజీ సీఎం కేసీఆర్ కు అందించారు. అయితే, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కేసీఆర్ హాజరవుతారా లేదా అనేదానిపై స్పష్టత లేదు.

# సెక్స్ స్కాండల్ కేసులో ఎంపీకి నో బెయిల్

**బెంగళూరు (ప్రశ్న న్యూస్)** లైంగిక వేధింపులు, అత్యాచారం కేసులో అరెస్టు అయిన ప్రజ్వల్ రేవణ్ణకు కోర్టులో ఎదురు దెబ్బ తగిలిగింది. బెంగుళూరులోని 42వ ఏసీఎంఎం కోర్టు అత్యాచారం, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది, మే 31వ తేదీ అర్ధరాత్రి బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సిట్ ప్రజ్వల్ రేవణ్ణను అరెస్టు చేసింది. బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన కోర్టు ప్రజ్వల్ రేవణ్ణను ఆరు రోజుల సిట్ కస్టడీకి ఇస్తూ ఆదేశించింది. సిట్ కస్టడీ ఇస్తే న్యాయవాదిని సందర్శించేందుకు అనుమతించాలి. అంతేకాకుండా ఇంటి భోజనానికి అనుమతి ఇవ్వాలని ప్రజ్వల్ తరఫు న్యాయవాది అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ రేవణ్ణను కలవడానికి న్యాయవాదిని 9.30 నుంచి 11.30 వరకు అనుమతించాలని కోర్టు ఆదేశించింది. వైద్య పరీక్షలకు సహకరించాలని ప్రజ్వల్ రేవణ్ణకు కోర్టు సూచించింది. నిందితుడు ప్రజ్వల్‌ను విచారణ పేరుతో వేధించరాదని కోర్టు పేర్కొంది. దీనికి ముందు ప్రజ్వల్ రేవణ్ణను సిట్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఈ సమయంలో ప్రజ్వల్ జడ్జి ముందు చేతులు కట్టుకుని నిలబడ్డాడు. వాదనలకు ముందు సిట్ రెండు నివేదికలను సమర్పించింది. కస్టడీ కోసం సిట్ రిమాండ్ పిటిషన్ దాఖలు చేసింది.ఎస్పీపీ అశోక్ నాయక్ కస్టడీ కోసం వాదించారు. ప్రజ్వల్‌పై అత్యాచారం ఆరోపణలు వచ్చాయని, హాసన్ జిల్లాలోని హాలేనరసీపురలో కేసు నమోదు అయ్యిందని కోర్టుకు చెప్పారు. బాధితురాలు ఇంటి పనిమనిషి అయినప్పటికీ అతను చాలా ప్రమాదకరమైనవాడని, జాగ్రత్తగా ఉండాలని మహిళను చాలాసార్లు హెచ్చరించాడని, అలాంటి పనులు చేయడం అతని హాబీ అని సిట్ అధికారులు కోర్టుకు చెప్పారని తెలిసింది. ప్రజ్వల్ రేవణ్ణ రెండోసారి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేశారని, ఆయన బాధితులు వంద మందికి పైగా ఉన్నారని సిట్ ఆరోపించింది. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం అది అత్యాచారం, ప్రజ్వల్ స్వంతంగా వీడియోను రికార్డ్ చేశాడని, వాట్సాప్ కాల్ చేసి బట్టలు విప్పమని అడిగాడని సిట్ అధికారులు కోర్టుకు చెప్పారు. ఆ సందర్భంలో న్యాయమూర్తి మీరు ఇక్కడ పూర్తి కథను చెప్పవద్దని, కస్టడీకి గల కారణాన్ని మాత్రమే చెప్పండి అని అన్నారని తెలిసింది.ఆ తర్వాత ప్రజ్వల్ రేవణ్ణను పూర్తిగా విచారించాల్సి ఉందని, చాలా మంది బాధితులు ముందుకు రావడం లేదని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, చాలా మంది మహిళలు అతని బాధితులుగా ఉన్నారని, అశ్లీల వీడియో వైరల్ కావడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారని, ప్రజ్వల్ ను విచారించాలని, అతను వీడియో తీసిన మొబైల్ ఫోన్‌ను గుర్తించాల్సి ఉందని, దీంతో పాటు పలువురు సాక్షులను సేకరించాల్సి ఉందని సిట్ అధికారులు కోర్టుకు చెప్పారు. ప్రజ్వల్ డ్రైవర్ మొబైల్ మాత్రమే రికవరీ చేయబడిందని, ప్రజ్వల్ మొబైల్‌లో పేస్ లాక్ ఉందని, వీటన్నింటిపై విచారణ జరగాల్సి ఉందని సిట్ అధికారులు కోర్టుకు వివరించారని తెలిసింది. ప్రజ్వల్ దౌత్యపరమైన పాస్‌పోర్ట్‌ను ఉపయోగించి దేశం విడిచిపెట్టాడని, తిరిగి రావడం అతని ఉద్దేశం కాదని, అతను విదేశాలకు ఎందుకు వెళ్లాడో ఇంతవరకు చెప్పలేదని, 14 రోజుల పాటు కస్టడీలోకి తీసుకోవాలని ఎస్పీపీ అభ్యర్థించారు. అయితే వాదనలు విన్న కోర్టు ఆరు రోజులు ప్రజ్వల్ రేవణ్ణను సిట్ కస్టడీకి ఇవ్వడానికి అంగీకరించింది.

# వేలాది బిడ్డల్ని చంపిన బలిదేవత ఎవరు.?

ప్రభుత్వమే సమాధానంగా కేటీఆర్ పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలి దేవత ఎవరని ప్రశ్నించిన కేటీఆర్.. ఆ సమాధానాన్ని మాత్రం ఖాళీగా వదిలారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు కేటీఆర్. మరోవైపు, తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులపై కేటీఆర్ ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇందులో చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారంపై ఆయన మండిపడ్డారు. అధికారిక చిహ్నంలో చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించాలనుకోవడం మూర?త్వమని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇప్పుడు వాటిని తీసివేయాల్సిన అత్యవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఏనాడూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని, ముఖ్యమంత్రికి రాష్ట్ర చరిత్ర గురించి తెలియదని కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అధికారిక చిహ్నంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదని కేటీఆర్ అన్నారు. కానీ ఇప్పటికే ఉన్న వాటిని తొలగించవద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఈ నిర్ణయాలను మార్చుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలను కలుపుకుని పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు.

# లిక్కర్ ఒనర్స్ పంచాయితీ

హైదరాబాద్ : తెలంగాణలో అత్యంత లాభదాయకమైన వ్యాపారం మద్యం వ్యాపారం. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఎక్కువ ఆదాయం వచ్చే బిజినెస్ ఇదొక్కటే. మద్యం షాపులు, బార్ ఓనర్లే కాదు.. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారు కూడా భారీగా వెనకేస్తున్నారు. అందుకే బార్స్, వైన్స్ లైసెన్స్‌ల కోసం లక్షల రూపాయల వెచ్చించేందుకు కూడా వెనుకాడడం లేదు. ఇక మద్యం షాపులు, బార్ల ద్వారా ప్రభుత్వానికి నిత్యం కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. ఇలా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగే వ్యాపారాన్ని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోంది. భారీగా లాభాలు వచ్చే మద్యం షాపులు, బార్లలో నేతలు, కార్పొరేట్ సంస్థల యజమానులు భారీగా పెట్టుబడి పెడుతున్నారు. కొందరు డైరెక్టుగా పెట్టుబడి పెడితే.. కొందరు ఇండైరెక్టుగా వీటిలో వాటా కలిగి ఉంటారు. అందుకే రెండేళ్ల కోసారి నిర్వహించే మద్యం షాపుల టెండర్లకు పోటీ పెరుగుతూనే ఉంది. టెండర్ ఫీజుల లక్షల రూపాయలు ఉంది.

తిరిగి చెల్లించరు.. అయినా టెండర్లు వేస్తూనే ఉన్నారు. ఇక ఇప్పుడు తెలంగాణలో బార్ ఓనర్లు, వైన్స్ ఓనర్ల మధ్య కొత్త పంచాయతీ మొదలైంది. బార్‌షాపుల ఓనర్లంతా ఒక్కటై వైన్ షాపుల యజమానులపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వైన్ షాపు పక్కన పర్మిట్ రూమ్స్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. నిబంధనల ప్రకారం ఇది 100 చ.మీ మించి ఉండకూడదు. కానీ మద్యం షాపుల యజమానులు వీటిని పట్టించుకోవడం లేదు. 2 వేల చ.మీ వరకు కూడా పర్మిట్ రూమ్స్ నిర్వహిస్తున్నారు. దీంతో బార్లకు వచ్చే కస్టమర్లు తగ్గిపోతున్నారు. ఇక వైన్ షాపులలో ఎలాంటి తినుబండారాలు తయారు చేయరాదు. కానీ వైన్స్‌కు అనుబంధంగా ఏర్పాటు చేసే పర్మిట్ రూంలు మినీ బార్లుగా కనిపిస్తున్నాయి. ఒక్క ఏసీ మినహా ఇక్కడ అన్ని వసతులు ఉంటున్నాయి. అన్నిరకాల ఆహార పదార్థాలు దొరకుతుంటాయి. ఇదిలా ఉంటే.. వైన్స్‌కు ప్రభుత్వం చాలాకాలంగా పర్మిట్ రూంలకు అనుమతి ఇస్తుంది. ఇందుకు అదనంగా రూ.2 లక్షల రుసుం వసూలు చేస్తుంది.

# తగ్గిన పర్సంటేజ్...

**వరంగల్ :** సాధారణ ఎన్నికలను తలపించేలా తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. చిన్న చిన్న చెదురుముదురు ఘటనలు మినహా వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే మునుపటి ఎన్నికలతో పోలిస్తే.. ఈసారి ఉప ఎన్నికలో పోలింగ్ పర్సంటేజ్ తగ్గింది. పట్టబద్రులు ఓటరు నమోదు చేసుకోవడంలోను కొంత అలసత్వం వహించారు. ఊహించని విధంగా పోలింగ్ శాతం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. 2021లో పట్టభద్రుల ఎన్నికలు జరగగా 5 లక్షల5 వేల565 ఓటర్లకు గాను 3లక్షల 87 వేల 989 మంది గ్రాడ్యుయేట్స్ వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అప్పుడు 76.73శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి సాయంత్రం 4 గంటల వరకు 68.65 శాతం పోలింగ్ నమోదైంది. 4 గంటల్లోపు క్యూలైన్లలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఈసారి మొత్తంగా పోలింగ్ పర్సంటేజ్ 72.37 % నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి 12 వేల 806 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈసారి ఉప ఎన్నికల్లో కొత్తగా మళ్లీ పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని సూచించిన నేపథ్యంలో లాస్ట్ టైం కంటే తక్కువ మంది 4 లక్షల 63 వేల 839 మంది పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకున్నారు. అటు పోలింగ్ విషయంలో చేతులెత్తేశారు. ఇక పార్లమెంట్ ఎన్నికల బిజీలో పడ్డ కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఓటు హక్కు నమోదు చేయించుకోలేదు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. గత ఎన్నికలతో పోల్చితే పోలింగ్ పర్సంటేజ్ తగ్గడం కొందరి అభ్యర్థులను కలవర పెడుతుంటే.. మరికొందరిలో కాన్ఫిడెన్స్ పెంచుతుంది. నమోదైన పోలింగ్ పై అభ్యర్థులు ఎవరిపాటికి వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసిన క్షణం నుంచి పోలింగ్ పర్సంటేజ్ తగ్గడం ఎవరికి లాభం? ఎవరికి నష్టం? అనే చర్చ తీవ్రంగా జరుగుతోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లే తరలివచ్చి ఓటు హక్కు సద్వినియం చేసుకున్నారని.. ఆ ఓటు కచ్చితంగా తన విజయానికి దోహదపడుతుందని బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీపై ఉన్న విశ్వాసంతో విద్యావంతులు తనను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే శాసన మండలకి పంపుతారని సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కూడా గెలుపు విశ్వాసంతో ఉన్నారు. తనలాంటి విద్యావంతుని ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపడం కోసం విద్యావంతులంతా కంకణం కట్టుకున్నారని.. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే తనకు పట్టం కడతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ అనుకూల ఓట్లే దాదాపుగా నమోదయాయని అవి తన విజయానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ధీమాతో ఉన్నారు. ఓటర్లు తనకు మద్దతుగా నిలిచారని కాన్ఫడెన్స్ వ్యక్తం చేశారు. ఓవైపు లాస్ట్‌టైం కంటే పోలింగ్ పర్సెంటేజ్ తగ్గడంతో.. పట్టభద్రులు ఈసారి పట్టం కడతారోనన్న ఉత్కంఠ నెలకొంది. ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపును జూన్ 5న చేపట్టి, ఫలితాలు వెల్లడించనున్నారు

# కేసీఆర్ మళ్లీ సైలెంట్

**హైదరాబాద్ :** నేటి రాజకీయాల్లో సోషల్ మీడియాకు ఉన్న ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి పార్టీకి తప్పకుండా ఒక ఐటీ సెల్ మెయింటెయింన్ చేయక తప్పని పరిస్థితి. అలాగే, నాయకుల వ్యక్తిగత ఖాతాలు, పేజీలు నడుపుతుంటారు. అందుకోసం ప్రత్యేక సిబ్బంది కూడా పని చేస్తుంటారు.

సోషల్ మీడియాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చాలా చురుకుగా ఉంటారని అందరికీ తెలుసు. సోషల్ మీడియా వేదికగా ఆయన చాలా విషయాలు పంచుకుంటూ ఉంటారు. ప్రజలను, ముఖ్యంగా యువతను చేరువ కావడానికి ఇది మంచి మార్గం. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఈ దారిని పార్లమెంటు ఎన్నికల ముందు ఎంచుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కేసీఆర్ ప్రజల మధ్యకు వెళ్లడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. బస్సు యాత్రలు, సోషల్ మీడియా ఖాతా, టీవీ ఛానల్ ఇంటర్వ్యూ ఇలా చాలా మార్గాల్లో ప్రయత్నించారు. తమ నాయకుడు ప్రజల్లోకి రావడం మంచిదని ఆయన అభిమానులు శుబపరిణామంగా అనుకున్నారు. కానీ, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే షరా మామూలే. కేసీఆర్ ఎక్కడా కనిపించడం లేదు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో కూడా కేటీఆరే ఎక్కువగా కనిపిస్తున్నారు. దీంతో కేసీఆర్ మళ్లీ తన దిశ మార్చుకున్నారా? అనే చర్చ జరుగుతున్నది. సోషల్ మీడియాలోనూ కేసీఆర్ ప్రెజెన్స్ మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలింది. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎక్స్‌లో ఆయన అరంగేట్రం చేశారు. వచ్చిన రెండు రోజులకు తన ట్వీట్లతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపారు. కరెంట్ కోతల గురించి ఘాటైన ట్వీట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన సర్క్యులర్ వివాదాన్ని రేపారు. ఈ వివాదం చినికి చినికి మన్నె క్రిశాంక్ అరెస్టు వరకు వెళ్లింది. ఆ తర్వాత మే 1న కార్మికులకు మేడే శుభాకాంక్షలు చెప్పి తన ఎక్స్ ప్రయాణానికి తాత్కాలిక విరామాన్ని ప్రకటించారు. కేసీఆర్ ఎక్స్ ఖాతా మొదలు పెట్టి నెల పూర్తి కావొస్తోంది. ఇన్ని రోజుల్లో ఏడు పోస్టులు పెట్టిన కేసీఆర్ మే 1వ తేదీ నుంచి మరే పోస్టూ పెట్టలేదు. ఓ టీవీ చానెల్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూకు సంబంధించిన ఫొటోనే ఎక్స్‌లో ప్రొఫైల్ ఫొటోగా పెట్టుకున్నారు. ఇక కేసీఆర్‌కు ఉన్న ఛరిష్మాకు తగిన విధంగా ఎక్స్ ఖాతాలో ఫాలోయింగ్ రాలేదు. నెల రోజులు అవుతున్నా ఇంకా 33 వేల మంది ఫాలోవర్లు మాత్రమే వచ్చారు. అదే కేటీఆర్‌కు ఈ సంఖ్య 43 లక్షలు. కేసీఆర్ ఎక్స్ అకౌంట్ యాక్టివ్‌గా లేకపోవడం కూడా ఈ ఫాలోవర్ల సంఖ్య తక్కువగా ఉండటానికి ఒక కారణమై ఉండొచ్చు. కానీ, అభిమానులు చాలా వరకు ఆయన మాటలను వినాలనే కోరుకుంటారు. చూడాలి, కేసీఆర్ తీరు మారుతుందో లేదో.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు మంచి రోజులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ని రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా తీర్చిదిద్దాలని ప్రభు త్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చాలావరకు అద్దె ఆఫీసుల్లోనే కొనసాగుతున్నాయి.

చా లా ఏళ్లుగా ఇరుకు ఆఫీసుల్లో పనిచేయలేక అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే వాటి స్థానం లో కార్పొరేట్ కార్యాలయాలను తలదన్నే రీతిలో అధునాతన భవనాలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లకు వచ్చే వారు కూర్చోవడానికి కొన్నిచోట్ల కుర్చీలు లేకపోవడం తో చెట్ల కింద బయట వారు సర్దుకుపోతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వర కు కార్యాలయాల్లో వారు నిలబడాల్సిన ప రిస్థితి నెలకొంది. రానున్న రోజుల్లో అ లాం టి పరిస్థితి రాకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ ఆఫీసులను తలదన్నేలా తీర్చిదిద్దాలని సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 141 సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయాలుండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనాల్లో నడుస్తుండగా ప్రస్తుతం నిర్మాణం పూర్తి చేసుకున్న ఆదిలాబాద్‌లో ని బోథ్,' మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సబ్ రి జిస్ట్రార్ ఆఫీసులను ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభించాలనిప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52 చోట్ల కార్యాలయాలకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కూడా కేటాయించారు. భూములు సిద్ధంగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడా స్థలాలను అన్వేషించాలని, పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలాలు అందుబాటులో ఉంటే అక్కడే నూతన భవనాలు నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు.

మొదటి దశలో ఆదాయం ఎక్కువగా తెచ్చిపెడుతున్న రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని ఆయన నిర్ణయించారు. అక్కడికి వచ్చే క్రయ, విక్రయదారులు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేంత సేపు మంచి ఆతిథ్యమిచ్చే, ఆహ్లాదంగా ఉండే కార్పొరేట్ లుక్, వెయిటింగ్ హాల్, తాగునీటి సదుపాయం, కేఫ్‌టేరియా లాంటి అన్ని సదుపాయాలుండాలని సిఎం అధికారులకు సూచించారు. అవన్నీ ఉండేలా ఈ నిర్మాణాలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే చోట సిబ్బంది కొరత లేకుండా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఆదాయం తక్కువగా ఉన్న జిల్లాల ఆఫీసుల నుంచి ఎక్కువ పని ఉన్న చోటుకు సిబ్బందిని సర్దుబాటు చేయాలని కూడా ఆయన ఆదేశించారు.



# తమిళంలో బిజీగా నటి కీర్తి సురేశ్

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నేను శైలజతో తెలుగు ఇండస్ట్రీలోకికి ఎంట్రీ ఇచ్చి అనతికాలంలోనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగు సినిమాలకు బ్రేక్ ఇచ్చేసి వరుసగా తమిళంతో పాటు బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే హిందీ నటుడు వరుణ్ ధావన్‌తో ఒక సినిమా చేస్తున్న ఈ భామ తాజాగా 'రఘు తాతా' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమాకు సుమన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి రీసెంట్‌గా టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ విడుదల తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అయితే అదే రోజు తెలుగులో అల్లు అర్జున్ పుష్ప విడుదల కానుంది. దీంతో ఆగష్ట్ 15న రెండు పెద్ద సినిమాలు పోటి పడనున్నట్లు తెలుస్తుంది. ఇక రఘు తాతా టీజర్ చూస్తే.. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ లో క్యాడెట్ శిక్షణ పొందుతున్న కీర్తి సురేష్ పాత్రతో టీజర్ ప్రారంభమవుతుంది.

అయితే ఔఅఅ మాస్టర్ హిందీలో శిక్షణ ఇస్తుండగా.. నాకు హిందీ రాదు తమిళంలో చెప్పండి సార్ అంటూ కీర్తి సురేష్ చెబుతుంది. దీంతో ఈ చిత్రం తమిళ ప్రజలపై హిందీని రుద్దడం చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తుంది. ఒక సన్నివేశంలో హిందీ పరీక్ష రాస్తేనే ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది అంటే దానిని కీర్తి సురేష్ తిరస్కరించడం చూడవచ్చు. 'సలార్' తో సక్సెస్ అందుకున్న హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఎంఎస్ భాస్కర్, రవీంద్ర విజయ్, దేవదర్శిని, రాజీవ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. షాన్ రోల్డన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.

# పవన్ కాల్‌షీట్ల కోసం ఎదురుచూపు

## హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తికి కసరత్తు




టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో పెట్టాడని తెలిసిందే. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న సినిమాల్లో ఒకటి హరిహర వీరమల్లు . పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని ఇప్పటికే నిర్మాత ఏఎం రత్నం చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇటీవలే ఏపీ ఎన్నికల షెడ్యూల్ ముగియడంతో పవన్ కల్యాణ్ ఎప్పుడెప్పుడు షూటింగ్ అప్‌డేట్ ఇస్తాడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. వారి కోసం నెట్టింట ఇంట్రెస్టింగ్ న్యూస్ హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ షూటింగ్‌ను జూన్ 15 నుంచి షురూ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ షూటింగ్ మొదలైన వారం తర్వాత చిత్రీకరణలో పాల్గొనబోతున్నాడని సమాచారం. ఈ సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్లు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచుతున్నాయి. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏ దయాకర్ రావు నిర్మిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కల్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల్లో కూడా నటిస్తున్నాడు.

# కథాకథనం లోపించిన .. గ్యాంగ్ ఆఫ్ గోదావరి



కొన్ని నెలలుగా మూతపడిన థియేటర్ల తలుపులు మళ్లీ తెరచుకునేలా ఈ వారం మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అందులో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఒకటి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి రావడం... విష్వక్‌సేన్ కథానాయకుడిగా నటించిన సినిమా కావడంతో విడుదలకి ముందే సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. రచయిత కృష్ణచైతన్య దర్శకత్వం వహించడంతోపాటు... ప్రచార చిత్రాలూ ప్రేక్షకుల్ని ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఎదగడం మన హక్కు అని నమ్మిన ఓ యువకుడు లంకల రత్నాకర్ (విష్వక్ సేన్). తండ్రి చెప్పిన ఆ మాటని చిన్నప్పుడే బాగా ఒంటబట్టించుకుంటాడు. తనలోని మనిషిని పక్కనపెట్టి, ఎదుటివాళ్లని వాడుకోవడమే పనిగా పెట్టుకుంటాడు. చిన్నచిన్న దొంగతనాలు చేసే రత్నాకర్ ... స్థానిక ఎమ్మెల్యే దొరసామి (గోపరాజు రమణ)కి కుడిభుజంగా మారతాడు. దొరసామి, నానాజీల మధ్య నడుస్తున్న రాజకీయ వైరంలోకీ తలదూర్చుతాడు. ఆ రాజకీయం అతన్ని ఎక్కడిదాకా తీసుకెళ్లింది? అతను కోరుకున్నట్టు ఎదిగాడా, లేదా? లంకల్లోని పగ అతన్ని ఎలా వెంటాడింది? బుజ్జి(నేహాశెట్టి), రత్నమాల (అంజలి)లతో రత్నాకర్‌కు ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాలు ..ఇందులో ఉన్నాయి. గోదావరి నేపథ్యంలో సినిమా అనగానే పచ్చటి పల్లెసీమలు, ప్రశాంతమైన వాతావరణమే గుర్తొస్తుంది. ఇప్పటివరకు మన సినిమాల్లో ఎక్కువగా చూపించింది అదే. కృష్ణచైతన్య మాత్రం కాస్త భిన్నంగా ఎరుపెక్కిన గోదావరిని ఈ సినిమాలో చూపించారు. అక్కడి రాజకీయాలు, ఆధిపత్య పోరు, లంక గ్రామాల్లోని పగ, ప్రతీకారాలతో ఓ యువకుడి ప్రయాణాన్ని ముడిపెడుతూ కథని మలిచారు. అక్కడక్కడా రంగస్థలం ఛాయలు కనిపించే ఈ కథ పరిధి గోదావరి అంతా విస్తృతంగానే వుంటుంది. ప్రతీ పాత్రకీ దానిదైన ఓ ప్రయాణంతో స్క్రిప్ట్‌ని రాసుకున్నాడు దర్శకుడు. కానీ విష్వక్‌సేన్, అంజలి పాత్రలు మినహా మిగతా ఏ పాత్రలూ ప్రభావం చూపించవు. గాఢత, భావోద్వేగాలే ఇలాంటి కథలకు బలం. కానీ ఇందులో చాలా సన్నివేశాలు మరీ ఎక్కువ నాటకీయతతో సాగడం.. ప్రతినాయకుడి పాత్రల్లో బలం లేకపోవడం.. కథానాయిక నేహాశెట్టి పాత్ర కూడా పెద్దగా ప్రభావం చూపించేలా లేకపోవడంతో ఆశించిన భావోద్వేగాలు పండలేదు. రాజకీయ క్రీడలో భాగంగా కథానాయకుడు వేసే ఎత్తులు పైఎత్తులు చాలానే ఉంటాయి. వాటిని మరింత ఉత్కంఠభరితంగా తెరకెక్కిస్తే బాగుండేది. ఇంత గాఢమైన కథని, నేపథ్యాన్ని ఆవిష్కరిస్తున్నపుడు ప్రతినాయకుల్ని మరీ అంత బలహీనంగా చూపించడం కథకు ఏమాత్రం అతకలేదు. లంక గ్రామాల్లో కత్తి పట్టే సంప్రదాయంతో సన్నివేశాల్ని మొదలుపెట్టిన దర్శకుడు వేగంగానే కథా ప్రపంచంలోకి తీసుకెళ్లారు. కథానాయకుడిని మాస్‌గా ఆవిష్కరించిన తీరు, పోరాటాలు, అంజలి పాత్ర ప్రయాణం ప్రథమార్ధానికి ఆకర్షణగా నిలుస్తాయి.

కథానాయకుడి పాత్రలో మాస్ కోణం, అతని వ్యక్తిత్వం వరకూ సమస్యలేమీ లేకపోయినా... ఆ పాత్ర ఎదుగుదల చూపెట్టిన తీరే మరీ సినిమాటిక్‌గా అనిపిస్తుంది. ఓ ఎమ్మెల్యేని కిడ్నాప్ చేయడం, మరో ఎమ్మెల్యేని చంపి నదిలోకి విసిరేయడం వంటి సన్నివేశాలే అందుకు ఉదాహరణ. ద్వితీయార్థం సినిమాలో నదిలో సాగే ఓ సన్నివేశం బాగుంది. చివర్లో తండ్రీ, కూతుళ్ల బంధం నేపథ్యంలో భావోద్వేగాల్ని పండించే ప్రయత్నం చేసినా అదేమీ ప్రభావం చూపించలేదు.

# కోట కోచింగ్‌లపై మరో సీరిస్




ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ వేదికగా వచ్చిన వెబ్ సిరీస్‌లలో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న సిరీస్ 'కోట ఫ్యాక్టరీ'. ఉన్నత చదువులు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో ఉన్న విద్యార్థుల జీవితాల ఆధారంగా వచ్చిన ఈ వెబ్ సిరీస్ విడుదలైన నాటి నుంచే మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి రెండు సీజన్‌లు విడుదల కాగా తాజాగా మూడో సీజన్ అనౌన్స్‌మెంట్ ఇచ్చింది నెట్‌ప్లిక్స్. 'కోట ఫ్యాక్టరీ' 3వ సీజన్ 20 జూన్ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. ఇక పంచాయత్ వెబ్ సిరీస్ ఫేమ్ జితేంద్ర కుమార్ ఇందులో టీచర్‌గా నటించగా.. వైభవ్(మయూర్ మోర్) లీడ్ రోల్‌లో నటించాడు. ఐఐటీలో సీటు కోసం కోటా లో వైభవ్(మయూర్ మోర్) పడిన ఇబ్బందులను ఆధారంగా ఈ వెబ్ సిరీస్ వచ్చింది. సౌరభ్ కన్నా రూపొందించిన ఈ వెబ్ సిరీస్‌కు రాఘవ్ సుబ్బు దర్శకత్వం వహించారు. అహ్సాస్ చన్నా, మయూర్ మోర్, రేవతి పి÷-లశై తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# తండ్రిని తలచుకుంటూ.. మహేశ్ ఎమోషనల్ పోస్ట్



తెలుగు చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన నటుడు కృష్ణ. అర్ధ శతాబ్దం పాటు తన సత్తా చాటిన ఈ లెజెండరీ నటుడి జయంతి నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు, అభిమానులు ఆయన్ని గుర్తుచేసుకుంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇక తన తండ్రిని తలచుకుంటూ మహేశ్ బాబు ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మిమ్మల్ని ప్రతి క్షణం మిస్ అవుతున్నాను. నా ప్రతి జ్ఞాపకంలోనూ మీరు ఎప్పటికీ జీవించే ఉంటారు' అంటూ కృష్ణ యంగ్ లుక్‌లో ఉన్నప్పటి ఫొటోను మహేశ్‌బాబు పంచుకున్నారు. హీరో సుధీర్ బాబు కూడా కృష్ణను తలచుకుంటూ పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే మామయ్య. మీ పక్కన కూర్చొని 'హరోం హర' చూడాలనుంది. నేను ఇలాంటి యాక్షన్ సినిమాలో నటించాలని మీరు ఎప్పుడూ ప్రోత్సహించేవారు. ఈ సినిమా మీకోసమే చేశాను. మీరు గర్వపడేలా చేస్తానని హామీ ఇస్తున్నాను' అని రాసుకొచ్చారు. అశోక్ గల్లా కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. ఈ సినిమాలోని రెండో పాటను కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. 'జై బోలో కృష్ణ' అంటూ సాగే ఈ పాటను ఆయనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# దేవకీ నందన వాసుదేవ నుంచి సాంగ్ రిలీజ్




టాలీవుడ్ యాక్టర్ అశోక్ గల్లా కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా దేవకీ నందన వాసుదేవ. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల డైరెక్ట్ చేస్తున్నాడు.

2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీ నుంచి ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం సెకండ్ సింగిల్ జై బోలో కృష్ణ సాంగ్ లాంఛ్ చేశారు. రఘురామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజిషన్‌లో స్వరాగ్ కీర్తన్ పాడాడు.

ఈ మూవీకి జాంబిరెడ్డి ఫేం ప్రశాంత్ వర్మ కథనందిస్తున్నాడు. మేకర్స్ ఫస్ట్ యాక్షన్ వీడియోలో.. బురదలో జరిగ్గ÷ట్ సన్నివేశంతో కట్ చేసిన ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ ఇప్పటికే సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. యూనిక్ కథాంశంతో తెరకెక్కుతన్న ఈ సినిమాలో అశోక్ గల్లా మాస్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు డైరెక్టర్ టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు.

ఈ మూవీని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ తెరకెక్కిస్తున్నారు.

సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నీ బిడ్డకు మరణగండం.. లేదా అతని చేతిలో మరొకరికి మరణం అనే డైలాగ్స్‌తో సాగే టీజర్ సినిమాపై ఇప్పటికే క్యూరియాసిటీ పెంచుతోంది.



# స్కూళ్లలో యూనిఫామ్ పుస్తకాలు

# అమ్మితే చర్యలే: హైదరాబాద్ డీఈవో

## హైదరాబాద్ డీఈవో కీలక ఆదేశాలు

### ప్రజాప్రశ్న కథనంపై స్పందించిన డిఇఓ

- ప్రైవేట్ స్కూళ్లు యూనిఫాం, షూస్ అమ్మడం నిషేధం
- పుస్తకాల అమ్మకం పైనా కీలక ఆదేశాలు
- ఇతర జిల్లాల డీఈవోలు ఇంకా ఎందుకు స్పందించలేదు.?
- ఫీజుల పైనా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "ప్రజాప్రశ్న" దినపత్రికలో పాఠశాలలో మొదలైన పుస్తకాల వ్యాపారం అనే కథనంపై హైదరాబాద్ జిల్లా డీఈవో స్పందించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రైవేట్ (అన్-ఎయిడెడ్) స్కూళ్లలో యూనిఫాం, షూస్ అమ్మడాన్ని నిషేధించారు. ఈ మేరకు జిల్లా పరిధిలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్స్ ఆఫ్ స్కూల్స్‌కు మే 30న ఉత్తర్వులు జారీ చేశారు.

హైదరాబాద్ జిల్లా పరిధిలోని స్టేట్ సిలబస్, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ సిలబస్ బోధించే అన్ని ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్, షూస్, బెల్ట్‌ల అమ్మకాలు జరగకుండా చూడాలని అధికారులను డీఈవో రోహిణి ఆదేశించారు. అయితే, స్టేషనరీ, పుస్తకాల లాంటి వాటిని మాత్రం 'నో లాస్ - నో ప్రాఫిట్' బేసిస్ మీద స్కూలు ఆవరణలో కౌంటర్ల ద్వారా అమ్ముకోవచ్చునని పేర్కొన్నారు. ఇందులో లాభాపేక్ష లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ స్కూళ్ల ఆవరణలో యూనిఫాం, షూస్ విక్రయించకుండా పర్యవేక్షించేందుకు అన్ని మండలాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని డీఈవో సూచించారు. ఈ నిబంధనలను అతిక్రమించిన పాఠశాలలు, యాజమాన్యంపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడకూడదని ఆదేశాలు జారీ చేశారు. దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిప్యూటీ ఇన్స్‌పెక్టర్లు, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ నిర్ణయం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఫీజు రెగ్యులేషన్ పైన కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు చెల్లించేందుకు ప్రభుత్వమే ఒక పోర్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే ఫీజులు చెల్లించేందుకు వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### ప్రైవేట్ స్కూల్స్ ప్రత్యామ్నాయ మార్గాలు

ప్రజా ప్రశ్న దినపత్రికలో వచ్చిన కథనంపై ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు కంగుతిని ప్రత్యామ్నాయ మార్గాలను వెతకడం తల్లిదండ్రులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రైవేట్ స్కూల్స్ ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునే ఛాన్స్ ఉందని స్థానికంగా స్టేషనరీ స్టోర్స్‌తో డీల్ చేసుకొని యూనిఫాం, షూస్, స్టేషనరీ అక్కడ నుంచే తీసుకునేలా తల్లిదండ్రులకు తప్పనిసరి పరిస్థితి కల్పించే ప్రమాదం ఉందని కొంత మంది నెటిజన్లు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ స్కూల్స్ ఇలా చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ

# ఏసీబీకి చిక్కిన కుషాయిగూడ సీఐ, ఎస్ఐ

- పోలీసు శాఖలో లంచాల దాహం పెరుగుతోందా.?
- ఏసీబీకి చిక్కని ఇంకా ఎంతో మంది అధికారులు వాళ్ల సంగతేమిటి.?
- పోలీస్ స్టేషన్లో పని అంటేనే కాసులు లేనిది కానీ వైనమా.?
- ఇలా అవినీతిమయమైతే సామాన్యులకు న్యాయం జరిగేది ఎక్కడ.?



**కుషాయిగూడ (ప్రశ్న న్యూస్)** ప్రజలకు న్యాయం జరిగే పోలీసు శాఖలోనే లంచాలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. కిందిస్థాయి అధికారి నుండి స్టేషన్ ఆఫీసర్ వరకు ప్రతి కేసుకు లంచం తీసుకుంటుంటే సామాన్య ప్రజలకు అన్యాయం జరిగిన వాళ్లకు న్యాయం జరుగుతూ%శీ%దా.? నీతి నిజాయితీగా ఉన్న పోలీసు అధికారులకు కొంతమంది అవినీతి అధికారులచే చెడ్డ పేరు వస్తుంది. దానికే కాదు పూర్తి పోలీసు శాఖకే చెడ్డపేరు తెస్తున్నారు కొంతమంది అవినీతి అధికారులు. ఇప్పటికే ఫోన్ క్యాపింగుతో ప్రజలకు పోలీసు అధికారులపై విశ్వాసం సన్నగిల్లుతుంటే మరోపక్క ప్రజలను పీక్కుతినే కొంత మంది అధికారుల అవినీతిపై బెంబెలెత్తిపోతున్నారు. ఏది ఏమైనా ఏసీబి డీజీగా సివి ఆనంద్ బాధ్యతలు చేపట్టిన నుండి ప్రభుత్వ అవినీతి అధికారులలో రైళ్లు పరిగెత్తుతున్నాయి. సివి ఆనంద్ అంటే మజాకా ఆయన కు ఉన్న నీతి నిజాయితీకి ఇంకా ఎన్ని తిమింగలాలు బలి కాక తప్పదో ఆ అవినీతి త్రిపంగలాలకే తెలియాలి. కానీ ఈ ఏసీబీ దాడులతో ప్రజలు మాత్రం చాలా సంతోషంగా ఉన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఏసీబీ శాఖ ఇలా పనిచేయాలి అంటూ కితాబు ఇస్తున్నారు. ఇది అంతా సివి ఆనంద్ చలవే. లంచం తీసుకుంటూ పలువురు అధికారులు అవినీతి నిరోధక శాఖకి చిక్కారు. భరత్ రెడ్డి అనే వ్యక్తి భూ వివాదం కేసును మూసివేసేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రాచకొండ పోలీసు కమిషనరేట్ కుషాయిగూడ పోలీసులు రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, సబ్ ఇన్‌స్పెక్టర్ షఫీ, మధ్యవర్తి ఉపేందర్‌లను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రెండు గంటలకుపైగా ఏసీబీ సోదాలు నిర్వహించారు. భూ వివాదం పరిష్కారం కోసం ఈ పోలీసు అధికారులు మధ్యవర్తిని ఏర్పాటు చేసుకుని అతని ద్వారా లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ గుర్తించింది. భరత్ రెడ్డి ఆఫీసులో మధ్యవర్తి ఉపేందర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గుర్రంగూడ సమీపంలో ఉన్న ఇన్‌స్పెక్టర్ వీరస్వామి నివాసంలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా వదిలిపెట్టబోమని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆనంద్ కుమార్ తెలిపారు.

# గొర్రెల స్కామ్‌లో ఇద్దరు ఉన్నతాధికారుల అరెస్ట్

### - రూ.2.10 కోట్ల గొర్రెల స్కామ్‌లో ఏసీబీ దూకుడు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేస్తున్న యాంటీ కరెప్షన్ బ్యూరో - ఏసీబీ తాజాగా మరో ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసింది. ఈ గొర్రెల పంపిణీ పథకంలో ఏకంగా రూ. 2.10 కోట్ల అవినీతి జరిగిందని రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఈ ఏడాది ఫిబ్రవరిలో నలుగురు ప్రభుత్వ అధికారులను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే వారి నుంచి సేకరించిన సమాచారంతో మరింత లోతైన దర్యాప్తు జరిపిన ఏసీబీ తాజాగా మరో ఇద్దరు కీలక అధికారులను పట్టుకుంది. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన స్కామ్‌లో దూకుడు పెంచిన ఏసీబీ అధికారులు శుక్రవారం మరో ఇద్దరిని అరెస్ట్ చేసింది. తెలంగాణ పశుసంవర్ధకశాఖ సీఈఓ సబావత్ రామ్‌చందర్‌తో పాటు ఓఎస్‌డీ కళ్యాణ్ కుమార్‌లను అరెస్ట్ చేశారు. రూ. 2.10 కోట్ల గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంలో రామ్‌చందర్, కళ్యాణ్ కుమార్ నిందితులుగా ఉన్నారని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రామ్‌చందర్, కళ్యాణ్ కుమార్‌లను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు వారిద్దరినీ కోర్టులో హాజరు పరిచారు. ఇక ఫిబ్రవరిలో నలుగురు అధికారులను ఏసీబీ అరెస్ట్ చేసింది. కామారెడ్డి వెటర్నరీ ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రవి మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్‌లను అరెస్ట్ చేసి కోర్టు ఆదేశాలతో చంచల్ గూడ జైలుకు తరలించింది. గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడి ప్రైవేట్ వ్యక్తులతో కలిసి బినామీ బ్యాంక్ ఖాతాల్లోకి పథకం నిధులను తరలించినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. 2017 జూన్ 20 వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 12 వేల కోట్ల బడ్జెట్‌తో ఈ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ సమీపంలోని కొండపాకలో ఈ పథకాన్ని మొదలు పెట్టారు. ఈ పథకంలో భాగంగా ఒక్కో యూనిట్‌కు 21 గొర్రెలకు గాను రూ. 1,25,000 ఇచ్చారు. ఆ తర్వాత యూనిట్ ధరను రూ. 1,75,000కు పెంచారు. ఇందులో రూ. 1,31,250ను రాష్ట్ర ప్రభుత్వం భరించగా రూ. 43,750ను లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు

# ఆర్టీసీ ఆఫర్

### - ఐటిఐల్లో శిక్షణ..ఆ తరవాత ఉద్యోగాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** పెద్దగా చదువు లేకపోవడంతో నిరుద్యోగంతో నానా అవస్థలు పడుతున్న వారి కోసం తాజాగా తెలంగాణ ఆర్టీసీ ఓ గుడ్ న్యూస్ తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఓ కీలక ప్రకటనను చేశారు. హైదరాబాద్, వరంగల్ నగరాలలో ఆర్టీసీ సంస్థ ఐటిఐ కాలేజీలలో యువతకు వివిధ ట్రేడ్లలో శిక్షణ ఇస్తూ వారికి ఉపాధి అవకాశాలను చూపుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మెకానిక్ డీజిల్, వెల్డర్, మోటార్ మెకానిక్ వెహికల్, పెయింటర్ లాంటి వివిధ ట్రేడులలో ప్రవేశం కల్పించబోతున్నారు. ఈ కాలేజీలో ప్రవేశం కోసం జూన్ 10 చివరి తేదీ కానుంది. అంతలోపు దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ ఆర్టీసీ ఐటిఐ కాలేజ్లలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ఈ ట్రేడ్స్ లో చేరేందుకు అర్హత ఉన్నవారికి ప్రవేశం కల్పిస్తోంది టీజీఎస్‌ఆర్టీసీ. ఇక శిక్షణ కొరకు వెబ్ సైట్ ను ఉపయోగించి అప్లికేషన్ పెట్టాలి. ఈ కోర్సులలో మోటార్ మెకానిక్ వెహికల్ రెండు సంవత్సరాల వ్యవధి, మెకానిక్ డీజిల్ ఏడాది శిక్షణను కలిగి ఉంటుంది. ఈ రెండు ట్రేడ్స్ చదవాలన్నవారు కచ్చితంగా పదవ తరగతి పాసై ఉండాలి. అలాగే పెయింటింగ్ శిక్షణకు రెండు సంవత్సరాలు, వెల్డింగ్ అయితే ఏడాదికాలం శిక్షణను కలిగి ఉంటుంది. వీటికి కేవలం ఎనిమిదో తరగతి పాస్ అయితే చాలు. ఇందులో కేవలం కొన్ని పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయి కాబట్టి అర్హులైన వారు వీటికి దరఖాస్తు తొందరగా చేసుకుంటే మేలు. వీరు శిక్షణ పూర్తి కాగానే ఆర్టీసీలోనే ఉద్యోగాలు పొందుతున్నారు.

# హామీలన్నీ ప్రణాళిక ప్రకారం నెరవేరుస్తా

### - మంత్రి పొంగులేటి హామీ



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రణాళిక ప్రకారం నెరవేరుస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులతో సహా ఈ ప్రాంత సాగునీటికి కృషి చేస్తానని అన్నారు. పాలేరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సాగర్లోఓ నీరు లేకున్నా పాలేరు రిజర్వాయర్ ద్వారా అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు.

# ఆస్పత్రులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్

### - క్యాంటీన్ బిల్లులు 20 కోట్ల వరకు చెల్లించాలి

### - మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ప్రభుత్వ ఆస్పత్రులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆస్పత్రి క్యాంటీన్లకు బిల్లులను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందని తెలిపారు. రూ.20 కోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో రోగులు, వైద్యులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాల్లో రోగులు, డ్యూటీ డాక్టర్లకు ఆహారం సరఫరా చేస్తున్న డైట్ క్యాంటీన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజులుగా బిల్లులు చెల్లించడం లేదు. దీంతో డైట్ క్యాంటీన్ సప్లై చేస్తున్న వారి బకాయిలు రూ.20 కోట్లకు చేరుకుంది. కొంతకాలంగా బిల్లులు రాకపోవడంతో పాటు సరుకుల ధరలు పెరగడంతో క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేయడం తమకు ఇబ్బంది కలుగుతుందని గాంధీ, ఉస్మానియా, పెట్లబుర్జు, సంగారెడ్డి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రులకు ఆహారం సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, డీఎంఈ డాక్టర్ ఎన్.వాణి, వైద్య శాఖ కమిషనర్‌ను గురువారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వమే తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు క్యాంటీన్ కాంట్రాక్టర్లు పడుతున్న ఇబ్బందులకు సంబంధించి టైమ్స్ న్యూస్ నెట్‌వర్క్‌లో ప్రచురితమైన ఒక వార్తకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588